నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 25 జూన్ 2023 | 1

26న తాళ్ల పద్మావతిలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-హనుమకొండ

కాజీపేట మండలం సోమిడి శివారులో గల తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల నందు జూన్ 26న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 15 కంపెనీలకు పైగా ఇంటర్వ్యూలో పాల్గొన్నట్లు తెలిపారు. 2016 నుండి 23 వరకు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులైన విద్యా ర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి గల విద్యార్థులు https://tpce.in/ placement_reg.htmc, వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సాధారణ విద్యార్హతలు కలిగిన విద్యార్థులు సైతం ఇంటర్వ్యూకి హాజరు కావచ్చునని, విద్యార్థులు పూర్తి సర్టిఫికెట్లతో సోమవారం ఉదయం తొమ్మిది గంటల వరకు కళాశాలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ తాళ్ల వంశీ, తాళ్ల చైతన్య, కళాశాల ప్రిన్సిపల్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

రాష్ట్ర జేపీసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య



నవతెలంగాణ-వరంగల్

గ్రామపంచాయతీ సిబ్బందికి వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేపీసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య అన్నారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో డీపీఓ మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనం పెంచాలి. మల్టీపర్పస్ వర్కర్స్‌ను రద్దు చేయాలి. కారోబార్, బిల్‌కలెక్టర్ సహాయ కార్యదర్శులుగా నియమించాలి. ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ కోశాధికారి సదానందం, జిల్లా నాయకులు గూడల్లి ఉప్పలయ్య, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎంలో మెడికో ఆత్మహత్యాయత్నం కలకలం

తలనొప్పితో రెండు టాబ్లెట్లు మింగిన విద్యార్థిని
చెమటలతో కంగారుపడి ఎంజీఎంలో చేరిక
ఆత్మహత్యాయత్నం చేసుకుందనే వార్తల పుకార్లు



నవతెలంగాణ-మట్టెవాడ

కేఎంసి కళాశాలలో పీజీ వైద్య విద్యార్థులు దగ్గుకు, తలనొప్పికి ఏ టాబ్లెట్ వేసుకొని ఆస్పత్రిలో చేరిన ఒక్కసారిగా వార్తలు గుప్పుమంటున్న వైనం. కాకతీయ మెడికల్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యయత్నం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సష్టించిన విషయం విదితమే అది దష్టిలో పెట్టుకొని పీజీ వైద్య విద్యార్థులు ఎవరికి అస్వస్థతో చేరిన బయట వేరే రకంగా పుకార్లు గొప్ప మంటున్నాయి ఇదే కోవాలో శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో పీడియాట్రిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పీజీ వైద్య విద్యార్థిని లాస్య ఆత్మహత్యాయత్నం పుకార్లు కలకలం సష్టించింది. శుక్రవారం రాత్రి నైట్ డ్యూటీ లో నిద్ర లేకపోవడంతో శనివారం ఉదయం విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్న వైద్య విద్యార్థిని లాస్య మైగ్రేషన్ తగ్గించుకోవడం కోసం తలనొప్పి ట్యాబ్లెట్ ఉదయం ఎనిమిది గంటలకు వేసుకోంది అయిన తలనొప్పి తగ్గకపోవడంతో మరో టాబ్లెట్ వెంటనే వేసుకుంది. డబుల్ డోస్ ఒక్కసారిగా తీసుకోవడంతో శరీరంలో చెమటలు పట్టడంతో భయాందోళనకు గురైన విద్యార్థిని తన తోటి వైద్య విద్యార్థినిలకు ఫోన్ చేసి వారి సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేరింది. వైద్యులు ధైర్యం చెప్పి సెలైన్ బాటిల్లు పెట్టడంతో వెంటనే కోలుకుంది ఇది ఇలా ఉండగా వైద్య విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసుకుందని బయట పుకార్లు షికార్లు చేశాయి.వైద్య విద్యార్థిని ఆత్మహత్యయత్నంపై వస్తున్న పుకార్లపై ఎంజీఎం సూపరిండెంట్ వి చంద్రశేఖర్, కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా మోహన్దాస్ ను వివరణ కోరగా వైద్య విద్యార్థిని పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమైనవని తాను తలనొప్పితో రెండు టాబ్లెట్లు వేసుకొని చెమటలు పట్టడంతో కంగారుపడి ఆసుపత్రిలో చేరిందని దీనిపై వైద్యులు ఆమెకు ధైర్యం చెప్పి చికిత్స అందించడంతో కోలుకున్నదని ఆత్మహత్యాయత్నం అనేది అవస్తవమని దయచేసి వార్తలు ప్రచురించే ముందు నిజా నిజాలు తెలుసుకొని ప్రసారం చేయాలని ఇది ఒక విద్యార్థినీ వారి తల్లిదండ్రుల మానసిక క్షోబాకు గురి చేస్తుందని దయచేసి గమనించాలని కోరారు.

అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-ఐనవోలు

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో జీపు జాత నిర్వహించడం జరుతుందాన్నారు. జూన్ 28న హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్రవ్యాప్త జీపు జాతను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఐనవోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అందుకు సంబంధించిన కరపత్రాలు పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ను తగ్గిస్తూ వస్తుందని దీనివలన సెంటర్ల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. దీంతోపాటు టీఏ, డీఏ లు పోషకాహారం, పక్కా భవనాలు, ఖాళీ పోస్టులు లాంటి సమస్యలతో ఐసిడిఎస్ వ్యవస్థ కుంటుపడి పోతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కు తక్షణమే బడ్జెట్ ను కేటాయించి బలోపేతం చేయాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని 45వ ఐఎల్సి సిఫార్సులు అమలు చేయాలని అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే ను అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొని జయప్రదం పిలుపునిచ్చారు. పూజారి రమాదేవి, కొత్తూరు సమక్క, రాజేశ్వరి, మెరుగునీల, సుభద్ర, ఎండి ఫారిజన, దీపిక, రేణుక,అనూష, విమల, హేమలత, శారదలు పాల్గొన్నారు.





తిరుపతి వెంకటేశ్వరుని దర్శించుకున్న దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలలో అడుగుపెట్టినటువంటి ఈ శుభ సందర్భంలో మా ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా వైభవంగా నిర్వహించి ఈ 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాల అనంతరం దైవిక దర్శనం కొరకు శనివారం తిరుమల తిరుపతికి రావడం జరిగింది ఆ దేవుని అనుగ్రహంతో ప్రజలందరూ ప్రశాంతంగా వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. దేశంలో ఉన్నటువంటి అనేక రాష్ట్రాలు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు. దేవుని అనుగ్రహం తోటి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆయురారోగ్యాల తోటి ఉండాలని వారినాయకత్వం మునుముందుకు సాగాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది అన్నారు.



అభివృద్ధి పనులలో వేగం పెంచండి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

అభివద్ధి పనులు వేగం పెంచాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని భవనాల నిర్మాణ అనుమతుల మంజూరు తో పాటు భద్రకాళి, వడ్డేపల్లి బండ్ లలో కొనసాగు తున్న పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల మంజూరు కోసం రాంనగర్ప్రాంతంలో భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికుల ఫిర్యాదు మేరకు డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో నయీం నగర్ నాలాలో ప్రవాహ తీరును పరిశీలించారు. అనంతరం పద్మాక్షి కాలనీలోని శ్రీరాంనగర్‌లో భవన నిర్మాణ అనుమతి కోసం పరిశీలన జరిపారు, హంటర్ రోడ్ శాయంపేట ప్రాంతంలో దుర్గాదేవి కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. మంకీ ఫుడ్‌కోర్ట్ ప్రాంతంలో గల ముకుంద అపార్ట్మెంట్ ప్రాంతంలో పరిశీలనలు జరిపిన కమీషనర్ అక్కడి స్థానికులు చొరవ తీసుకుంటే బేసిక్ రోడ్డు నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించాలని సిటీ ప్లానర్‌ను ఆదేశించారు . భద్రకాళి బండ్ ప్రాంతంలో కొనసా గుతున్న అభివద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ పనులు కొనసాగుతున్న తీరు పై సంతప్తి వ్యక్తం చేస్తు బండ్ పై గ్రీనరి,లైటింగ్ పనుల తోపాటు ఆట పరికరాలు, బాంక్వెట్ హాల్ నిర్మాణ పనుల లో వేగం పెంచాలన్నారు. వడ్డేపల్లి బండ్ పనులలో వేగం పెరగాల్సిన అవసరం ఉందని,కాంట్రాక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి పనులలో వేగం పెంచి నిర్దేశిత సమయం లో పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్‌రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సీహెచ్ఓ శ్రీనివాసరావు, ఈఈలు శ్రీనివాస్,సంజయ్‌కుమార్,డీఈలు సంతోష్ బాబు,రవి కుమార్ పాల్గొన్నారు.



ముగిసిన పోలీసు అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

ఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించిన ధ్రువ పత్రాల పరిశీలన శనివారంతో ముగిసింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈ నెల 14 నుండి మొదలైన ఈ పరిశీలన కార్యక్రమములో 7706 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలనకు కాల్ లెటర్లు జారీ చేయగా ఇందులో 6,663 మంది అభ్యర్థులకు సంబంధించి ధ్రువ పత్రాలను అధికారులు పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంగా హాజరైన అభ్యర్థులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధ్రువపత్రాలను పరిశీలించేందుకుగాను మొత్తం 20కిపైగా కౌంటర్లను ఏర్పాటు చేసి అభ్యర్థుల ఓరిజినల్ ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించారు. అలాగే దరఖాస్తు చేసుకున్న ఏదైనా తప్పులు నమోదు చేసినట్లయితే వాటిని తిరిగి సరిద్దిదుకునేం దుకుగాను అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ పరిశీలన కార్యక్రమములో డిసిపిలు ఏసిపిలు, పరిపాలన విభాగానికి చెందిన ఏఓ, సూపరింటెండెంట్లు, ఇతర పరిపాలన సిబ్బందితో పాటు ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూర్



కుటుంబ అవసరాల కోసం స్థోమతకు మించి అప్పులుచేసిన హెడ్‌కానిస్టేబుల్ వాటిని తీర్చలేక క్రిమి సంహార మందు తాగిఆత్మహత్య చేసుకున్న ఘటనఆత్మకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శని వారం మృతుని భార్య కొర్ర వసంత పోలీ సులకు ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కొర్రే భీం సింగ్ (54) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఇంటిస్థలం కొనుగోలు చేసి గృహాన్ని నిర్మించుకున్నారు. తన కుటుంబ అవసరాల కోసం రూ.25 లక్షల అప్పులు చేసారని వాటినిఎలా తీర్చాలని మనోవేదనతో ఈనెల 22 న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటికి బయలుదేరిన భీం సింగ్ గ్రామ చివరలో వాంతులు చేసుకుంటుండగా గ్రామస్తులు సాంబయ్య చూసి వారి కుమారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన వరంగల్ లోని ప్రవేట్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా చికిత్సపొందుతూ 23న రాత్రి మృతి చెందారని తెలిపారు. శనివారం మృతుని భార్య వసంత ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ బండారి కుమార్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక జిల్లా నాయకులు వెంకట్

నవతెలంగాణ-శాయంపేట

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక జిల్లా నాయకులు గొడుగు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో శనివారం తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ చలమల్ల రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచిన పేదలకు ఇండ్ల స్థలాలను, ఇండ్లను కట్టించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. 2022 నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిరుపేద లందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ ఒక్కరికి హనుమకొండ జిల్లాలో ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గహలక్ష్మి పథకం కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థానాల కోసం జూలై 3న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్ మాట్లాడుతూ జీవో 58 ప్రకారము పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నివాసముంటున్న పేదల పట్ల నిర్బంధాన్ని ఆపాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు బొట్ల కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సురేష్, టిఎంకేఎంకేఎస్ మండల కార్యదర్శి మొరే కుమారస్వామి, పైడి పాల్గొన్నారు.



సేవలు గ్రామాలకు విస్తరించాలి

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం

నవతెలంగాణ-హన్మకొండ

ఆధునిక భారతదేశంలో సమాజంలో వస్తున్న ఎన్నో రుగ్మతల, ఆరోగ్య సమస్యల, మూఢ విశ్వాశాల నుండి ప్రజలను చైతన్యం చేయడంతో పాటు అబాగ్యులకు, అన్నార్థులకు సేవ చేయడంలో స్వచ్ఛంద సేవాసంస్థల పాత్ర చాలా కీలకమైందని వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, న్యాయవాది చింతం సదానందం అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రం హంటర్ రోడ్డు లోని గౌడ భవనంలో శనివారం సాయి శివాణి ఒకేషనల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాధం పద్మజాదేవి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛంద సేవాసంస్థల రాష్ట్రస్థాయి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అత్యంత వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛంద సంస్థల సేవలను విస్తరించాలని ఆయన అన్నారు.

పద్మజాదేవికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

గత 22 ఏండ్లుగా సాయి శివాణి ఒకేషనల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును చింతం సదానందం చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా పద్మజాదేవి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో సమాజ సేవలో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. బాధలు అనుభవించిన వారే ఇతరుల బాధలను అర్థం చేసుకొని ఆపన్నహస్తం అందిస్తారని నా 22 సంవత్సరాల సేవలో ఎంతో మంది నిస్సహాయులకు అండగా నిలిచానని, నాప్రోత్సాహం, శిక్షణ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించానని తెలిపారు. అవార్డు పొందిన పద్మజాదేవిని పలువురు ప్రముఖులు అభినందించారు. బిసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తాళ్లపెల్లి సురేష్, సుశీల, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు బనుక సిద్ధిరాజ్ యాదవ్, రజక రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, న్యాయవాదులు కునూరు రంజిత్ గౌడ్, గోపిక రాణి, శ్రీనివాస్ రెడ్డి, బహుజన టీచర్స్ నాయకులు దామెర ఉపేందర్, టి వి అశోక్ కుమార్, స్రవంతి, ఎంపిడిఒ శ్రీధర్ రాజు, హన్మకొండ జాక్ నాయకులు తాడిశెట్టి క్రాంతి, మని మంజరి తదితరులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం స్వచ్ఛందంగా సేవ చేస్తున్న సంస్థలకు ఎదిగిన వారు పెద్ద ఎత్తున సహాయం అందించాలని అన్నారు. స్వచ్ఛంద సేవల ముసుగులో కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారని అలాంటి సంస్థలను ప్రభుత్వం రద్దుచేసి నిజాయితీగా, అంకిత బావంతో పని చేసే సంస్థలకు సహాయం అందివ్వాలని అన్నారు. 75ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఆకలి సూచిలో 107వ స్థానంలో ఉందని, మెజార్టీ పిల్లలకు పౌష్టికాహారం అందక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.

అవినీతి పెరిగి అసమాతలు పెరిగి, మానవీయ విలువలు మంటగలిసి భరోసా లేని నేటి సమాజంలో స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు చాలా అవసరమని అలాంటి సంస్థలకు పెద్ద ఎత్తున సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంషా పత్రాలు అందించారు. దిడ్డి ధనలక్ష్మి, ఉమ్మడి ఈశ్వరి, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, శ్రావణ్ కుమార్, ఆనంతుల కేదారి, కనక్క, కీర్తి రెడ్డి, కష్ణ గౌడ్, లత, మని మంజరి తదితరులకు వారు చేసిన సేవలకు ప్రశంశా పత్రాలు అందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మయూరి నాట్య కళా క్షేత్రం బందం, శ్రీ కళానిత కూచిపూడి నత్య కళాక్షేత్రం దుంపేటి అనిత కళా బందం చిన్నారులు, విశాఖపట్నం కు చెందిన సతీష్ ఇంద్రజాల ప్రదర్శనతో పాటు అంద కళాకారులు పాడిన పాటలు, డాన్స్, గాయకులు ఆరూరి పూలమ్మ, లావణ్య సభికులను ఆకట్టుకున్నాయి.





పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అశోక్

నవతెలంగాణ-హన్మకొండ

ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజు జాతికి. బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజులకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఎక్కడ తిరిగినా ముదిరాజులు వెంటపడి తరుముతారని హెచ్చరించారు. నీకు ఏ అర్హత ఉన్నదని ఒక విలేకరి అయిన ముదిరాజ్ బిడ్డను కిడ్నాప్ చేసి ఒకగుండా మాదిరిగా అతని చిత్రహింసలు పెెట్టుకుంటూ ముదిరాజ్ జాతిని అవమానపరిచిన కౌశిక్‌రెడ్డి ఇప్పటికైనా బుద్ధి మార్చుకో అని అధికార పార్టీ బీఆర్ఎస్ కౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా అధ్యక్షులు బయ్యస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి ,రాష్ట్ర కన్వీనర్ ఎన్ఆర్ఐ విభాగం చానబోయిన రాజ్‌కుమార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జోరుక సమ్మయ్యముదిరాజు జనగామ జిల్లా అధ్యక్షులు నీలగట్టయ్య ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు భువన దేవేందర్, ధర్మసాగర్ జెడ్పిటిసి పిట్టల శ్రీలత మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ నీల రాజు, ఉద్యోగుల సంఘం పులి ప్రభాకర్, వరంగల్ జిల్లా చింతల ప్రభాకర్ ,ఇండ్ల నాగేశ్వర్, పులి మధు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలి

పల్లె దావఖాన డాక్టర్లతో సమీక్షలో డీఎంహెచ్‌వో వెంకటరమణ

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు ,న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు ప్రోగ్రాం మహిళా ఆరోగ్య క్లినికల్ విజయవంతంగా నిర్వహిస్తూ సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా నిర్మాణం చేయాలని వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ కే.వెంకటరమణ అన్నారు. పల్లె దావకాన డాక్టర్లతో సమీక్ష సమావేశాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ ప్రోగ్రాముల ద్వారా సాధారణ ప్రజల నుండి ప్రజలందరూ లబ్ధి పొందే అవకాశం ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించి ఈ కార్యక్రమంలో ద్వారా సేవలందించాలని కోరారు. ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను నిర్వహిస్తూ ప్రతి సెంటర్లో పల్లెదావకాన డాక్టర్ల సేవలు ముఖ్యమైనవి అని తెలిపారు. అందులో ప్రధానంగా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ రావడానికి ప్రతి వ్యక్తి ఎత్తుకు తగ్గ బరువు ఉండకుండా, మానసిక ఒత్తిడికి గురవుతూ, ఆహారపు అలవాట్లలో మార్పులు తెచ్చుకోవడం వలన అధిక రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి వ్యక్తి హెల్త్ వెల్నెస్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా వైద్యం పొందవల్లని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధుల సంఖ్య ఎక్కువగా రాకుండా ఉండడానికి ప్రతి వ్యక్తి వ్యాయామము, ఆహారపలవాట్లు, మానసిక ఒత్తిడి తగ్గించుకొని మంచి ఆహారమును తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని కోరినారు .ఎవరికైనా అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే డాక్టర్ సలహా ప్రకారం క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకోవాలని కోరినారు . హెల్త్ వెల్నెస్సెంటర్ల ద్వారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కారము కాకుంటే టెలి మెడిసిన్ ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్ల సలహా ప్రకారము టెలి మెడిసిన్ ఉచితంగా పొందవచ్చునని తెలిపినారు. పల్లె దావకాన డాక్టర్లు సిబ్బంది వ్యాధి లక్షణాలతో ఉన్న ప్రతి వ్యక్తిని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, హెల్త్ వెల్నెస్సెంటర్ పల్లెదావకాన డాక్టర్లు ,డిప్యూటీ డెమోలు అనిల్ కుమార్, రాజకుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, డిడిఎం నితిన్ రెడ్డి మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలి

డిఆర్ డిఓ ఏపీడీ గుట్ట శ్రీనివాస్



నవతెలంగాణ-ఖానాపురం

మహిళా సంఘాలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, రుణాలు అందించడంలో, సేకరించుటలో ముందుండి మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలని డిఆర్‌డిఓ ఏపీడీ గొట్టే శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సెర్ప్ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఇచ్చిన అన్ని కార్యక్రమాలకు టార్గెట్ పూర్తి చేసి ప్రగతి సాధించాలని అన్నారు. సంఘాలు బాధ్యతాయుతంగా ఎస్‌హెచ్‌జి నెలవారి సమావేశాలు, లావాదేవీలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అన్నారు.బ్యాంక్ లింకేజీ నాన్ ఫార్మ్ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో వివో లు నెలవారి చేయాల్సిన ప్రగతిని100శాతం పూర్తిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివద్ధి చెందే విధంగా ఆదాయ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాల అభివద్ధి కొరకై ప్రణాళికలు సిద్ధంచేసి బ్యాంకులకు చేరవేయాలని సూచించారు. ఆన్లైన్ చేయుటలో వెనుకబడి ఉన్నవారు త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిపిఎం ఐబి సుధాకర్, డిపిఎం బ్యాంకు లింకేజ్ అనిత, డిపిఎం నాన్ ఫార్మ్‌భవాని, ఏపీఎం బ్యాంకు లింకేజ్ ప్రేమ్ కుమార్, ఏపీఎం సుధాకర్, మండల సమైక్య అధికారి కవిత, కోశాధికారి జ్యోతి, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

ఆన్లైన్ గేమ్స్‌తో మోసపోయిన యువకుడు

తల్లిదండ్రులు మందలించాడని యువకుడి ఉరేసుకుని ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



ఆన్లైన్ గేమ్స్‌తో మోసపోయిన యువకుడు తల్లిదండ్రులు మందలించారని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెక్కొండ మండలంలోని అప్పాల్‌రావుపేటలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అప్పలరావుపేట గ్రామానికి చెందిన భాషబోయిన కమలాకర్ శుక్రవారం రాత్రి తన కుమారుడు ఉదయ్ ఆన్లైన్ గేమ్స్‌లో మోసపోయి డబ్బు లు పోగొట్టుకున్నాడని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై షేక్ జానిపాష తెలిపారు. కమలాకరు అతని భార్య ఇంటిలో పడుకొనగా పక్కగదిలో తన రెండవ కుమారుడు అయిన బాషబోయిన ఉదయ్ (20) నిద్రపోయాడన్నారు. రాత్రి సుమారుగా 1.30 గంటల సమయంలో తను లేచి తన కొడుకు పడుకున్న గదిలోకి వెళ్లి చార్జింగ్ చూడగా తన కొడుకుఉదయ్ రూమ్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకున్నడన్నారు. తన కొడుకు ఆన్లైన్ గేమ్లు ఆడటంతో రూ.46వేలు పోగొట్టుకున్నారు.

తల్లిదండ్రులు మందలిస్తారని మనస్థాపంతో చనిపోయడన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
ఆదివారం 25 జూన్ 2023

జీపీ కార్మికుల హక్కుల సాధన

నవతెలంగాణ-మహాముత్తారం

పని బారెడు వేతనం బెత్తెడు అన్నట్లుగా మారింది. గ్రామ పంచాయతీల కార్మికుల పరిస్థితి, జనాభా అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీలో సిబ్బంది లేక దీంతో ఉన్న సిబ్బందిపై పని భారం పడుతుంది. ప్రభుత్వం అరకొర వేతనాలు చెల్లించి వెట్టిచాకిరి చేయించుకుంటుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీల అమలుకు నోచుకోకపోవడంతో కార్మికుల జేఏసీ పిలుపుమేరకు శనివారం జిల్లా కేంద్రంలో జీపీ కార్మికులు నిరసనలు తెలిపి భారీ ర్యాలీ తీశారు.



పనిలో ఉండగా పరధ్యానం పనికి రాదు

ఏరియా వర్క్ షాప్ ను సందర్శించిన జీఎం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

పనిలో ఉండగా పరధ్యానం పనికిరాదని, కేవలం పని మీదనే దృష్టి సారించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఏరియాలోని వర్క్ షాప్ ను సందర్శించిన ఆయన ముందుగా అక్కడి పనిముట్లను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, సరైన ప్రణాళికలు అమలుపరుస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డీజీఎం రామకష్టారెడ్డి, ఇంజనీర్లు వేణు, అరుణ్ ప్రసాద్, రమేష్, సూపర్‌వైజర్లు తదితరులున్నారు.



విద్యుదాఘాతంతో వద్ధురాలి ఇల్లు దగ్ధం

నిరాశ్రయురాలైన భాదితురాలికి శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా పంచాయితీ పరిధిలో గల మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి షాట్ సర్క్యూట్ కావడంతో ఇస్లావత్ బుచ్చమ్మ అనే వద్ధురాలి ఇల్లు పూర్తిగా దగ్ధం అవడంతో ఇంట్లో వున్నవంట సామాగ్రి, బట్టలు, మంచంతో సహా పూర్తిగా కాలి పోయి నిరాశ్రయురాలైంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్లావత్ బుచ్చమ్మ కూలికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి ప్రక్కనే వుండే స్థానికులు శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ కు సమాచారం తెలియజేయగా వెంటనే స్పందంచి శనివారం ఉదయం భాదితురాలిని కలిసి బాడిశ నాగరమేష్, ట్రస్ట్ సభ్యులు బియ్యం, నిత్యవసరాలు, 4 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

గ్రామస్తులు శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ వారు ఆపదలో వున్న వారికి, పేద వారికి చేస్తున్న సేవలను అభి నందించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు రాసపుత్ర శ్రీకాంత్, రమేష్, ధర్మ సోత్ దీపక్, రాసపుత్ తేజ, మైలోకి వంశీ, ఆరె ప్రశాంత్, నునావత్ రాజు, భూక్యా సామ్య, గణేశ్ , సందీప్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, నరేష్, గుమ్మల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

నాణ్యత ప్రమాణాల కొరకు విత్తన నమూనాల సేకరణ

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మనగ్రోమోర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లో శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు చేయవద్దని, అమ్మితే శాఖాపరమైన చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా విత్తనాల నాణ్యత ప్రమాణాలు పరీక్షించడం కొరకు విత్తన నాములనాలను సేకరించి విత్తన పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్‌కు పంపించినట్లుగా తెలిపారు. ప్రతి డీలర్ విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్లో పొందుపరచాలని, అంతేకాకుండా విత్తన కంపెనీ యొక్క స్టోర్స్ సర్టిఫికేట్ ఉన్న వాటినే అమ్మకం చేయాలని సూచించారు. స్టోర్స్ సర్టిఫికేట్ లేని విత్తనాలు అమ్మినా, కనీస ధరకంటే ఎక్కువ అమ్మినా లేదా విత్తనాల కృత్రిమ కొరత సష్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.. ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంట కాలం అయిపోయే వరకు బిల్లు, విత్తనం సంచులను దాచుకోవాలన్నారు.

పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఐదు మండలాల గ్రామ పంచాయతీ జేఏసీ కార్మికులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు మహదేవపూర్ మండలంలోని కార్మికులు మండల కేంద్రంలో సమావేశమై తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు అనంతరం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి కలెక్టరేట్ ముట్టడించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటుగా, కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించా లన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడంతో పాటుగా ప్రమాద భీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక జేఏసీ ఐదు మండలాల ఇన్‌ఛార్జ్లు కుమ్మరి రాజబాబు, మండల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్ ఉపాధ్యక్షురాలు సరోజన, గౌరవ అధ్యక్షులు వంగాల రాజమౌళి, జేఏసీ కన్వీనర్, వేమునూరు రవీందర్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టాలి

ఉపాధిహామీ ఏపీవో హరీష్

నవతెలంగాణ-మల్హర్ రావు



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టాలని ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను, సిబ్బందిని మండల ఉపాధి ఏపీఓ గిరి హరీష్ ఆదేశించారు. శనివారం మండలంలోని వళ్లెంకుంట, కొండంపేట గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీని సందర్శించారు.ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడారు. నర్సరీలో కలుపు మొక్కలు ఉంటే తీపించాలని సూచించారు.నర్సరీలో ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్ పాల్గొన్నారు.

ఎనిమియాపై సిబ్బందికి అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భుపాలపల్లి జిల్లా వైద్యాధి కారిగారి డాక్టర్ ధనసరి శ్రీ రామ్ ఆదేశా నుసారంగా డాక్టర్ మనో హర్ రెడ్డి అధ్య క్షతన అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి సిక్లి సెల్ ఎమిమియా(సిరల)కణం బలహీనతను గురించి శనివారం వివరించడం జరిగింది. ఇది సాధారణంగా వంశ పారంపర్యంగా వస్తుంది. ఇది ఎక్కువగా ఆదివాసులలో 100 మందిలో చూసుకుంటే అందులో 40 మందికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. అందువలన ముందుగా ఆదివాసి ఎక్కువగా ఉన్నా ప్రాంతాలను గుర్తించి ఈ పరీక్షలు చేయవలసి ఉంటుందని డాక్టర్‌తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజంట్ మాశూక్ అలీ, హెచ్ఎస్.సత్య నారాయణ.హెచ్ఎ.సుజాత., ఎఎన్ఎంలుపద్మ, బ్యూల, శైలజ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

జగదీష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండ

సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

జగదీష్ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

ఎమ్మెల్సీ పోచంపల్లి పంపిన చెక్కు అందజేసిన రెడ్కో చైర్మన్ ఎరువ సతీష్ రెడ్డి



నవతెలంగాణ-ములుగు

దివంగత నేత ములుగు జెడ్పీ చైర్మన్ కీ.శే.కుసుమ జగదీశ్వర్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చై ర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక ఇంఛార్జి జడ్పీ చైర్మన్ బడే నాజ్యోతి, పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయంగా జగదీశ్వర్ కుటుంబానికి పంపిన రూ.పది లక్షలను చెక్కు రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వారి కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, ఒక మంచిఉద్యమ కారున్ని కోల్పోవడం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక గోవిందనాయక్ ములుగు, వెంకటాపూర్, మంగపేట, కొత్తగూడ , ఏటూరు నాగారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ , రమణారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, కొమ్మరబోయిన వేణు, సునీల్.కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, గోవిందరావుపేట ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మల్క రమేష్, మల్లారెడ్డి, కూగిల.మహేష్, వీరమల్లు, ఎంపీటీసీ ప్రభాకర్, శ్రీహరి, రాజుయాదవ్, పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం

పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలి.. ప్రభుత్వ మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలి..

నివేదికలు సిద్ధం చేయండి.. సర్పంచ్‌లతో జరిగిన సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



నవతెలంగాణ-తాడ్వాయి

అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా చూడాలని ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బడే.నాగజ్యోతి అన్నారు. శనివారం రోజున ఆ తాడ్వాయి మండలం మేడారం లోని ఐటీడీఏ అతిథి గృహంలో స్థానిక మండల సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాబోవు రోజులలో దళిత బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మీ వంటి సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అర్హులైన ప్రతి వ్యక్తికి అందే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని తాడ్వాయి మండల సర్పంచ్‌లకు సూచించారు. లబ్దిదారుల ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శ కాలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎంపిక జరగాలన్నారు. రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ఘనత కేవలం సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వాణిశ్రీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గద్దం అరుణ, మేడారం, పూరట్టం, నర్లాపూర్, బీరెల్లి, దామెరవాయి సర్పంచుల చిడం బాబురావు, గొంది శ్రీధర్, చిన్నక్క, చంద్రం, సరిత తదతరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

బీజేపీ, బీఆర్ఎస్ లనుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిగా వారికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బోడ రాములు, కేశవాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీకి నాయకులు కావటి భాస్కర్, అనుము రాజేందర్, గొల్లపెల్లి రాజకొమురయ్య, ఎలగొండ మొగిలి, తారల రమేష్‌లు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారం లోకి రాగానే ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ భృతి, కౌలు రైతుకు రైతు బంధు, రైతు భీమా సౌకర్యం, రూ.5 లక్షల తో ఇల్లు కట్టిస్తామని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీతక్క అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రూ.1000 కోట్ల ప్రజా ధనం వృధా చేయడం జరిగిందని, ఉత్సవాల మీద ఉన్న ప్రేమ పేదవారి మీద ఉంటే బాగుండేదని, తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయి మన బాధలు తీరుతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ప్రజలు ఇవ్వాలని సీతక్క అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, కొండ తిరుపతి, మాజీ సహ కార సంఘం వైస్ చైర్మన్ పచ్చిమట్ల రాంబాబు, సహకార సంఘం డైరెక్టర్ నక్క సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కట్టే కోళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు చిర్రహరీష్, జీవన్, ప్రభుదాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క


నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంపల్లి రాజిరెడ్డి తండ్రి ఉప్పల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క మండల ఇన్‌ఛార్జ్, మాజీ మండల అధ్యక్షులు జాలబు అనంతరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పీఏసీఎస్ డైరెక్టర్ ఆషాడం మల్లన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధబోయిన శ్రీను, నాయకులు పురుషోత్తం నరసింహులు, జగన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి సుధాకర్, నల్లముక్క రవి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మృతుని కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆమె వెంట మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్, మండల బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆషాడము మల్లన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు, తుడుందెబ్బ మండల కార్యదర్శి కొప్పుల జగన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పార్లమెంట్ మహబూబాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శివ ప్రసాద్

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మహబూబాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల కేంద్రానికి చెందిన నర్ర శివ ప్రసాద్ ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ధ్రువ పత్రంతో చూపించి మాట్లాడారు. 1983 నుండి పార్టీ ఆవిర్భావం మొదలుకొని క్రియాశీల కార్యకర్తగా గ్రామ కమిటీ అధ్యక్షునిగా, వార్డు సభ్యునిగా మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యునిగా విశిష్ట సేవలను అందించినందుకు గాను గుర్తించి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపిక చేసినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి పూర్వవైభవం కోసం కష్టపడతానన్నారు. అత్యున్నత పదవీకి ఎంపిక చేసిన టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజునాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎర్ర వెంకన్నలకు కతజ్ఞతలు తెలిపారు.

సంఘం అంటే రాజకీయ పదవీకాదు సామాజిక బాధ్యత

టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్



నవతెలంగాణ-ములుగు

సంఘం అంటే రాజకీయ పదవీ కాదని సామాజిక బాధ్యత అని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్, కార్యదర్శి పోలు రాజులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్‌లకు టీఎన్జీవోస్ ములుగు జిల్లా పక్షాన కతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్నరెండు డీఏలు, పీఆర్‌సీ, ఐఆర్ ఇప్పించాలని తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు. జిల్లాల్లోపెండింగ్ లో ఉన్న కారు ణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ని కలకు ముందు సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్‌లు, ప్రమోషన్‌లు చేపట్టాలని కోరారు. ములుగు టీఎన్జీఓ కార్యాలయ ఏర్పాటు చేసే విధంగా మీ అడుగు జడలో కృషి చేస్తామన్నారు.

బాధితుడిని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందినఇస్లావత్ రాజశేఖర్ గృహం శుక్రవారం రాత్రి విద్యుత్ షాక్‌సర్క్యూట్‌తో దహనం కాగా శనివారం ఉదయం పలువురు ప్రజాప్రతినిధులు రాజశేఖర్‌ను పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితునికి ప్రభుత్వపరంగా అందే పూర్తి సహాయాన్ని అందించడంలో తోడ్పాటునందిస్తామన్నారు.ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ గృహం నిర్మించి ఇవ్వాలన్నారు. పరామర్శించినవారిలో పసర సర్పంచ్ ముద్దబోయినరాము, గాంధీనగర్ సర్పంచ్ భూక్యా సుక్యా, ఎంపీటీసీ లావుడియా రామ చందర్, వార్డు సభ్యులు చెరుకుల సురేష్ ఉన్నారు.

గణప సముద్రం చెరువులోకి గోదావరి జలాలు

వంగపల్లి వాణి చెరువు మత్తడితో నీరు విడుదల

నవతెలంగాణ-గణపురం



గణప సముద్రం చెరువులోకి గోదావరి జలాలు వచ్చాయి. రెండు రోజుల క్రితం బుద్ధారంలోని వంగపల్లి వాణి చెరువు నిండి మత్తడి పడుతుంది. మ త్తడి ద్వారా వచ్చిన నీరు గణప సము ద్రం చెరువులోకి వస్తున్నాయి. గణప సముద్రం చెరువ లో మిషన్ భగీరథ ట్యాంక్ ఏర్పాటు చేయడం, ఆ నీటిని శుద్ధి చేసే మూడు మండలాలకు మిషన్ భగీరథ నీరును విడుదల చేస్తున్నారు. ఈక్రమంలో గణప సముద్రం చెరువు నీటిమట్టం తగ్గిపోయింది. దీంతో గణప సముద్రం చెరువులో నీటిని నింపేందుకు రామప్ప చెరువు నుండి కేశవపురం మీదుగా వంగపల్లి వాణి చెరువులోకి నీటిని పంపించారు. చెరువు నుండి మత్తడి పడుతుండడంతో ఆ మత్తడి నీళ్ళ నేరుగా గణపసముద్రం చెరువులోకి పోతున్నాయి. రామప్ప చెరువులోకి దేవాదుల జలాలను రావడం మూలంగా అక్కడినుండి కేశవాపురం నుండి వంగపల్లి వాణి చెరువులోకి పంపించారు. ప్రస్తుతం చెరువు పూర్తిగా నిండి మత్తడి పడుతుంది. ఆ మత్తడి ద్వారా వచ్చిన నీరు గణపసముద్రంలో చెరువులోకి పోతున్నాయి. రామప్ప నుండి గణప సముద్రం చెరువులోకి గ్రావిటీ కెనాల్ నిర్మించవలసి ఉండగా ఆ పనులు పూర్తి కాలేదు. గ్రావిటీ కెనాల్ కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. కాని డబ్బులు విడుదల కాకపోవడంతో ఆ పనులు అలాగే నిలిచిపోయాయి. దీంతో గణప సముద్రం చెరువు మిషన్ భగీరథ నీటిని విడుదల చేయడం వల్ల చెరువు ఎండి పోయే ప్రమాదం ఉన్నందున ఎలాగైనా చెరువులోకి నీరు మళ్లించేందుకు వంగపల్లివాణి చెరువును నింపి మత్తడి ద్వారా గణప చెరువులోకి పంపిస్తున్నారు. ప్రస్తుతం వంగపల్లి వాణి చెరువు నిండి మత్తడి పడతూ కళకళలాడుతుంది. దీంతో రైతులకు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భూ తగాదాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

న్యాయం చేస్తామన్న పోలీసుల హామీతో విరమణ

నవతెలంగాణ-మల్హర్ రావు



భూ తగాదాలతో ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నం చేసుకునే ప్రయత్నం చేసిన సంఘటన మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.కొయ్యూర్ పోలీసులు, గ్రామస్తుల పూర్తి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అడ్డురి రమ అనే మహిళ తన ఇంటి పెరడు 12 గుంటల స్థలాన్ని తన సోదరుడు మొత్తం నాదేనని, నీకు దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరింపులకు గురి చేయడంతో మనస్తాపం చెందిన మహిళ పురుగుల మందు డబ్బాతో ఉరు చివరలో ఉన్న వాటర్ ట్యాంకు ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ప్రయత్నం చేసినట్లుగా తెలిపారు. బాధితురాలుకు న్యాయం చేస్తామని కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ సురేష్‌లు హామీ ఇవ్వడంతో మహిళ ఆందోళన విరమించింది.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

వీఈచ్‌పీఎస్ దుర్గం రమేష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని శనివారం తహశీల్దార్ మాధవీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముందుగా వికలాంగులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈరోజు రూ.4వేల పెన్షన్ వస్తుందంటే అది కేవలం మందకృష్ణ మాదిగ పోరాటం వల్ల వచ్చి oదని దుర్గం రమేష్ కొనియాడారు మందకృష్ణ మాదిగ లేకపోతే ఈరోజు వృద్ధులు, వికలాంగులు వితంతువులు వీరి పరిస్థితి దుర్భర జీవితం గడిపేవారని వికలాంగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రూ.3016 నుండి రూ.6 వేలకు పెన్షన్ పెంచాలని అలాగే అందులో రోస్టర్ ఆరు జనరల్ చేస్తూ అన్ని రకాల రోస్టర్ పాయింట్‌లను పదిలోపు మార్చాలి.

అదే విధంగా వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా ఏర్పాటు చేయాలని, ఏర్పా టు చేసిన జీవోను 34ను తక్షణమే 33 జిల్లాలకు కార్యాలయం ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. తదనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వికలాంగుల సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు దుర్గం రమేష్ .మండల ఉపాధ్యక్షులు మాదిగ రాజు, జనగాం సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం జాదురావుపేట(గూడూరు) గ్రామ పంచాయతీ పరిధి యూత్ కాంగ్రెస్ కమిటీని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ అధ్యక్షులుగా చీకట్లో సిరోజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఆత్మకూరు శశి కుమార్, అరికేల శ్రీనివాస్, గుండ మహేష్, ఉపాధ్యక్షులుగా కోట రవి, ఎండీ.పాషా, దుర్గం బాపు, కార్యదర్శిగా అన్మల సుమన్, సంయుక్త కార్యదర్శిగా దుర్గం శ్యామ్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, నీలం రవి, చీకట్ల మారుతి, దుర్గ మహేందర్, రమేష్, తిరుపతి, ఎడ్ల రాజేష్‌ల ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ మోసపూరిత ప్రభుత్వాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబుని భారీ మెజార్టీతో గెలిపించడంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య, మాజీ సర్పంచ్ మజీద్ ఖాన్, గ్రామ అధ్యక్షుడు సదానందం, సంపత్, మహేష్, సతీష్ తది తరులు పాల్గొన్నారు.

నోస్కూల్.. నోబ్యాగ్ డే.. కార్యక్రమం

నవతెలంగాణ-కాటారం

స్కూల్ పిల్లల పుస్తకాల భారాన్ని తగ్గించేందుకు తెలంగాణలో నో స్కూల్ నో బ్యాగ్‌డే అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. పాఠశాలన విద్యార్థులకు మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి అన్ని పాఠశాలల్లో ప్రతినెల నాలుగవ శనివారం నో స్కూల్ నో బ్యాగ్ డేను అమలు చేయాలని పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాటారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు భాష ప్రావీణ్యతకు సంబంధించి పద్యాలు, పాటలు, కథలు, కవితలు, సంభాషణలు మొదలగు అంశాలపై పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రాజమల్లయ్య తెలిపారు. డిజిటల్ మాధ్యమం ద్వారా బాలల వికాసానికి సంబంధించిన గంటల బడి అనే సినిమాను ప్రదర్శించినట్లు, ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, షకీల్‌ఖాన్, సుజాత, ప్రణీత, సమ్మయ్య, పరమ్ సింగ్, రమేష్, మల్లికార్జున్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2023లో శీలం రాజర్షికి సిల్వర్ మెడల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రానికి చెందిన శీలం రాజర్షి స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్-2023లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ రాజర్షికి సిల్వర్ మెడల్ సర్టిఫికెట్ అందజేసి అభినందించి మాట్లాడారు. హైదరాబాద్ షేక్ పేటలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జూనియర్ బాయ్స్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2023 పోటీలలో ఎస్వీఆర్ పాఠశాల విద్యార్థి శీలం రాజర్షి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాదించడం అభినందనీ యమన్నారు. హసన్‌పర్తి ముదిరాజ్ ముద్దుబిడ్డగా అత్యంత ప్రతిభను చాటినందుకుగాను రాజర్షికి అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ చేతుల మీదుగా సర్టిఫికేట్‌తో పాటు సిల్వర్ మెడల్‌ను అందించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శీలం పార్థసారది, మాజీ జెడ్పీటీసి పోతరాజు ప్రభాకర్, మంచాల స్వామిచరణ్, పి.నర్సింహరాములు, బొనగాని రమేష్, పండరినాథ్ బాలు, రమేష్, మేస్త్రి శ్రీను, బిక్షపతి, టి.ప్రసాద్, రెబ్బ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. శనివారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా18వ డివిజన్ లో బొడ్డు రాకేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన 18వ డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ మోడీ పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, శివరాత్రి నాగరాజు, అనుముల ప్రమోద్, బొట్ల వినయ్, పులి రాజు, బొడ్డు స్వాతి, గుండ్ల రమ, పులిచెరు ఉపేందర్, చంద్రమోహన్, చారి, అపురూప రజనీష్, వంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫైనాన్స్ కంపెనీ వేదింపులతో పలివేల్పుల గ్రామానికి చెందిన అంకూస్ గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడగా కేయూ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై రాజుకుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలువేల్పుల గ్రామానికి చెందిన సల్లరాజు అంకూస్ హంటర్ రోడ్డులోని ఒక హిందుస్థాన్ ఫైనాన్స్ కంపెనీలో తన భూమిని కుదువ పెట్టి గత సంవత్సరం అప్పు తీసుకున్నాడు. ఈ క్రమంలో అంకూస్ ఆర్థిక ఇబ్బందుల వల్ల డబ్బులు అందక ఫైనాన్స్‌కు కట్టాల్సిన ఇన్‌స్టాల్ మెంట్ కట్టడం ఆలస్యమైంది. దీంతో ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు ఇంటికి వచ్చి దౌర్జన్యంగా డబ్బులు కట్టాలని వేధింపులకు గురిచేశారు. దీంతో మనస్థాపం చెందిన అంకూస్ ఫైనాన్స్ కంపెనీ వారి వేధింపులతో వారి ముందేగడ్డి మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కంపెనీకి చెందిన ప్రతినిధులు అపస్మారక స్థితిలో ఉన్న అంకూస్‌ను చూసి పరారయ్యారు. స్థానికులు, ఆతని భార్య అంకూస్‌ను మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతు శనివారం మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు హిందుస్థాన్ ఫైనాన్స్ కంపెనీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజుకుమార్ తెలిపారు.

రైల్వే స్టేడియంలో స్వచ్ఛభారత్



నవతెలంగాణ-హనుమకొండ

సౌత్ సెంట్రల్ కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటిఆధ్వర్యంలో ఆజాదికాఅమృత్ మహోత్సవ్ 2వ విడతలో భాగంగా రైల్వేస్టేడియంలో శనివారం స్వచ్ఛ భరత్ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కలువ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆజాది కా అమత్ మహోత్సవ రెండవ విడతలో భాగంగా రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ సభ్యులు, రైల్వే కార్మికులు రైల్వే స్టేడియం నందు స్వచ్ఛభారత్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వర రావు, సభ్యులు ప్రశాంత్, రఘు, రవి కిరణ్, ప్రవీణ్, ప్రశాంత్ కుమార్, దేవి ప్రసాద్, సాయిరాజ్, మహేష్, ప్రవీణ్ కుమార్, హరీ, సమద్ పాషా, నాగరాజు, అమరనాథ్, అనిల్, సామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చందు పటేల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌లోని ఎన్టీఆర్‌నగర్ కాలనీకి చెందిన కాశెట్టి చందు పటేల్ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితుల య్యారు. ఈమేరకు శనివారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ చందుపటేల్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ చందు పటేల్ గతంలో ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కోకన్వీనర్‌గా, మాన్ కీ బాత్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు గుర్తించి పదవి అప్పగించడం జరిగిందన్నారు. కాగా తనపై నమ్మకంతో ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, తదితరులకు చందు పటేల్ కతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ జూడో ఛాంపియన్ షిప్ పోటీల్లో కాజీపేట మండలం మడికొండ నందుగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల జూడో క్యాంప్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ డి.ఉమామహేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయి కెడెట్ జూడో ఛాంపియన్షిప్ 2023 పోటీలలో పాఠశాల కళాశాల జూడో క్యాంపు విద్యార్థులు పాల్గొని ఐదు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. దీపిక, అనూష, గంగోత్రి, స్పందన, కపలు బంగారు పతకాలు, దివ్య ప్రగతిలు వెండి పతకాలు సాధించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు పథకాలు సాధించడానికి కృషిచేసిన కోచ్ నాగరాజు, పిడి పద్మ పిఈటి సరితలను వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిని విద్యారాణి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.1లక్ష విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శనివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో వడ్లకొండ గ్రామ గౌడ సంఘానికి రూ.1,01,116లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతం, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకాంతం, కుల పెద్దలు పట్టాపురం ఎల్ల గౌడ్,సంఘం సభ్యులు పట్టాపురం రాజుగౌడ్,పల్లె ప్రకాష్ గౌడ్, మాచర్ల కుమార్ స్వామి గౌడ్, ముంజాల సమ్మయ్య, పట్టాపురం అనిల్, పట్టాపురం రాజు, పట్టాపురం అశోక్, మద్దెల రాజు, మందాపురంరాజు, మధ్యల ఉప్పలయ్య, పల్లె సాయిలు,పట్టాపురం రాజకుమార్, మందాపురం అజయ్, మందాపురం రాజ్ కుమార్, పట్టాపురం సమ్మయ్య, పట్టాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీతం ఇయ్య ఏం చేస్కుంటారో.. చేస్కోండి

పారిశుద్ధ్య కార్మికులపై ఇస్లావత్ తండా సర్పంచ్ ఆగ్రహం

పస్తులుంటున్నాం జీతాలు ఇప్పించాలని జిల్లా అధికారులకు వేడుకోలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. గ్రామ కార్యదర్శి చెక్కులు జారీ చేసినా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ వాటిపై సంతకం చేయకుండా నాన్చుతున్నాడు. ఇక తమకు జీతాలు రాక కుటుంబాన్ని పోషించలేక పస్తులుంటున్నామని వెంటనే జీతాలు ఇప్పించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్ రవీందర్, మూడు రెడ్యా, మాలోత్ నీల తమకు జీతాలు ఇప్పించాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులను కోరారు. తమకు రావాల్సిన జీతాల చెక్కును సర్పంచ్ రమేష్ తనదగ్గరే పెట్టుకుని సంతకం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయారు. తమ జీతాల చెక్కును ఎందుకు ఆపుతున్నావని అడగ్గా ఎదురు దాడికి దిగుతున్నాడని తెలిపారు. మీకు జీతాలు ఇవ్వను.. ఏం చేసుకుంటారో చేసుకోండని దబాయిస్తున్నాడని చెప్పారు. నేను సర్పంచ్ ను నన్ను ఎవరూ ఏం చేయలేరు.. మీ దిక్కున్న చోట చెప్పుకోండని ఇష్టానుసారంగా దుర్భషలాడుతున్నాడని వివరించారు. జీతాలులేక ఆరు నెలలుగా కుటుంబం మొత్తం పస్తులుంటున్నామని వెంటనే జిల్లా అధికారులు స్పందించి తమకు జీతాలు ఇప్పించాలని విన్నవించారు. ఈ విషయంపై సంబంధిత సర్పంచ్‌ను 'నవతెలంగాణ' వివరణ కోరగా జీపి సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాకుండా, తమ స్వంత వ్యవసాయ పనులు చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే నన్నే బెదిరింపులకు గురి చేస్తున్నారని, నువ్వు ఎందుకు ఇయ్యవో మేం నీ అంతు చూస్తా మంటూ ఎదురు జవాబులు ఇస్తున్నారని చెప్పారు.

మృతుల కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

నడికుడ : మండలంలోని నర్సక్కపల్లీ గ్రామంలో తెలంగాణ బీసి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు తండ్రి వరికెల రాజీరు అలాగే ఓదెల యాదగిరి, కందికొండ అనిత, బొల్లికొండ శంకరయ్య లు పరమపదించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి మనోధైర్యం నింపి సానుభూతి తెలిపారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండలం పంథిని గ్రామానికి చెందిన దాట్ల సైనిక అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.1 లక్ష రూపాయల ఎల్ఓసీ ని మంజూరు చేయించి హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారుకి ఎమ్మెల్యే అందజేశారు.

అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి,ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బరిగెల సదానందం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మండలం కొండపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్కల నారాయణ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన పోశాల ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన అనంతరం ఊకంటి శ్రీరంగ రావు మృతి చెందగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరా మర్శించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దళిత ద్రోహి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి : గన్నోజు



నవతెలంగాణ-ఆత్మకూర్

దళితులను కించపరిచిన దళిత ద్రోహి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన గుండాలతో ప్రచారయాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటని టీడీపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. శుక్రవారంరాత్రి ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో గడపగడపకు గన్నోజు యాత్రలో భాగంగా ప్రజలను వారి సమస్యలను ఆడిగి తెలుసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులు,గుండాలు యాత్రను అడ్డుకొని ఎక్కడ టిడిపి ప్రచారం చేయవద్దని కేవలం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాత్రమే ప్రచారం చేసుకోవాలి తప్ప ఎవరిని ఇక్కడికి రాకుండా అడ్డకుంటామని వారి అనుచరులు వాగ్వాదానికి దిగారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సమస్యలు తెలుసుకొని ఎవరైనా వారి అవినీతిని ప్రశ్నిస్తే అడ్డుకుంటారా అని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రాజకీయబిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఆ విషయాన్ని మరిచిపోయి ఎమ్మెల్యే తన గుండాల చేత దాడి చేయించడం అవివేకమన్నారు.

మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. నీ దాడులకు బయపడి యాత్రను ఎట్టి పరిస్థితుల్లో నిలిపివేయమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియచేస్తామని వారే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. అధికారం ఉందని దూరంకారంతో స్థానికేతరుడైన బడా కాంట్రాక్టర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందనిన్నారు. ప్రజల ద్వారా నీ అవినీతి అక్రమాలు తెలుసుకొని వారికి వివరిస్తే వారిపై దాడులు చేస్తారా గుట్టలను దోచుకునేది మీరుకదా... తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా అణిచివేసింది మీరు కదా..ఎమ్మెల్యే కాకముందు మీ ఆస్తులు ఎంత ఎమ్మెల్యేగా తొమ్మిది సంవత్సరాలలో వేల కోట్లు సంపాదించింది వాస్తవం కదా అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ప్రశ్నించారు. గడప గడపకు గన్నోజు యాత్రకు అడ్డుపడితే సహించేది లేదని గన్నోజు శ్రీనివాసా చారి హెచ్చరించారు.

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఏఈ



నవతెలంగాణ-హసన్‌పర్తి

జీడబ్ల్యుఎంసీ పరిధి పలు డివిజన్‌లలో కార్పోరేషన్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణంలో సంబందిత కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని 66వ డివిజన్ ఇంచార్జి అసిస్టెంట్ ఇంజనీర్ దొడ్డపాటి హరికుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి వారాల సంఘం కమ్యూనిటీ భవనం సమీపంలో శనివారం నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలకు లోబడి పనిచేయాలన్నారు. అందుకు కాలనీవాసులు కాంట్రాక్టర్ చేస్తున్న పనులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల నాణ్యతా ప్రమాణాలు పరిశీలిచేందుకు ప్రత్యేకంగా కార్పోరేషన్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు, వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు, ఇతర సిబ్బంది సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉంటారని తెలిపారు.

ఈ సందర్భంగా ఏఈ వెంట కాంట్రాక్టర్ జనగాని సంపత్‌గౌడ్, పుల్ల నరేందర్, సిబ్బంది రాజమల్లు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ట్రైనీ సిబ్బంది ఉన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే పదవి నుండి తొలగించాలి

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ





నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ద్రోహి కౌశిక్‌రెడ్డి కేవలం ముఖ్యమంత్రి మెప్పు పొందడానికి ముదిరాజులను ఇష్టానుసారం దూషించడం సిగ్గుచేటని వెంటనే బీఆర్ఎస్ పార్టీ, పదవుల నుండి సస్పెండ్ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటనారాయణ మాట్లాడుతూ ఒక తెలంగాణ ద్రోహికి గవ ర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ప్రపోజ్ చేసినప్పుడు తెలంగాణ ప్రజలందరూ నిరసించారని అన్నారు. మానుకోటలో తెలంగాణ ఉద్యమకారులను రాళ్లతో రువ్విన కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ విప్ పదవిని ఇచ్చి బీసీ ప్రజలను అవమాన చేసే విధంగా ప్రభుత్వమే ఉసిగొలుపుతుందన్నారు. 53శాతం జనాభా ఉన్న బీసీల మొండి చేయి చూపిస్తున్న ప్రభుత్వం ఈ బడుగు బలహీనవర్గాల ఆత్మ అభిమానాన్ని కించపరిచే విధంగా పాడి కౌశిక్‌రెడ్డి అసభ్య పదజాలంతో మాట్లాడిన తీరును బీసీలతో పాటు ఎస్సి,ఎస్టి,బిసి లందరూ ముక్త కంఠంతో ఖండిస్తురన్నారు .కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి బహిష్కరించనట్లయితే తెలంగాణ బడుగు బలహీన వర్గాల ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి త్వరలో జరగనున్న శాసనసభ,పార్లమెంటు ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి వెంకట్ నారాయణ ప్రకటనలో హెచ్చరించారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నడికుడ : మండల కేంద్రంలో పలు గ్రామాల ముదిరాజ్ కుల బంధువుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. జీఎస్ఆర్ కెమెరా మెన్ వాసు ముదిరాజ్ అనే వ్యక్తిని తీసుకువెళ్లి కొట్టి జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ముదిరాజ్ కులస్తులు మండిపడ్డారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఖబర్దార్ నా కొడకా నువ్వు ఇంకోసారి మా ముదిరాజుల జోలికి వచ్చిన, మా పేరు ఎత్తినా బిడ్డ నిన్ను రాష్ట్రంలో ఎక్కడా తిరగనీయమని, ముదిరాజులంముక్తకంఠంతో హెచ్చరిస్తున్నామని, వాసు కు, అలాగే ముదిరాజుల జాతికి నువ్వు క్షమాపణ చెప్పాల్సిందేనని అప్పటివరకు తగ్గేదే లేదని నువ్వు క్షమాపణ చెప్పకుంటే ప్రభుత్వానికి ముప్పు అని ఇలాంటి వ్యక్తిని పార్టీ నుండి తొలగించాలని ముదిరాజులు బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని ముదిరాజ్ నాయకులు అలాగే పలు గ్రామాల ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ముదిరాజ్ జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

శాయంపేట : ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ యూనియన్ ముదిరాజ్ కుల సభ్యులు తాళ్ల రవి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలను వెలుగు తీస్తూ సమాజానికి తెలియపరిచే జర్నలిజం వృత్తిలో ఉండి ఓ ప్రైవేట్ ఛానల్‌లో పనిచేస్తున్న ముదిరాజును అక్రమంగా బంధించి, పరుషపదజాలంతో అతన్నే కాకుండా మొత్తం ముదిరాజ్ జాతిని తిట్టడం ముదిరాజులు అందరిని అవమానపరిచినట్లే అని తెలిపారు. ఎవరైనా తప్పులు చేస్తే లీగల్ గా చూసుకోవాలి కానీ, జాతిని తిట్టి అవమానపరిచే మాటలు అనకూడదని, ఎమ్మెల్సీ పదవిలో ఉండి కూడా ముదిరాజ్ జాతిని అవమాన పరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ కౌల్ట్ శేఖర్ రెడ్డి రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజులను దూషిస్తే, యావత్తు జాతి చేతులు ముడుచుకొని కూర్చొని ఊరుకోదని, తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

ఇప్పటికైనా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి

నల్లబెల్లి : ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్తులను, ముదిరాజ్ కులాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శనివారం ముదిరాజ్ కుల పెద్దలు పెద్ద ఎత్తున హాజరై పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పాండవుల రాంబాబు మాట్లాడుతూ ముదిరాజ్ కులాన్ని కించపరిచే ఎవరైనా సరే సహించబోమనివారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులానికి 24 గంటల్లో క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగనివ్వమని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల ప్రవీణ్, గోనెల నరహరి, గుండాల శ్రీశైలం, కుమారస్వామి, జక్కుల కుమార్, మేకల రాజయ్య, పెండ్యాల మహేందర్, జక్కుల శ్రీను, రవి, సూరయ్య, మోహన్, మనోజ్, ఇతర ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ వినతి

నవతెలంగాణ-హనుమకొండ

గొంతు ఇన్‌ఫెక్షన్ సమస్య వల్ల కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న తన సతీమణికి శస్త్రచికిత్స చేయించడానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనందించి ఆదుకోవాలని సీనియర్ జర్నలిస్టు మరుపట్ల జయపాల్ వేడుకున్నారు. మూడేళ్ల క్రితం తన భార్య మౌనికకు హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో గొంతుకు శస్త్రచికిత్స జరిగింది. సమస్య మళ్లీ పునరావృతం కావడంతో వైద్యం చేయించే స్థోమత లేదని గతంలోనే ఇల్లు విక్రయించి వైద్యం చేయించనట్లు పేర్కొన్నారు. సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులకు విన్నవించినా పరిష్కారం కావడం లేదని వైద్యానికి రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని కిమ్స్ ఆసుపత్రి వైద్యులు తెలిపారని దాతలు చేయూతనందించి తన కుటుంబాన్ని నిలబెట్టాలని వేడుకున్నారు.

దాతలు సహాయం చేయాలనుకుంటే **A/C: 32618992032 SBIBank, Googlepay/ Phone pay** 7780702333,9492054952 నంబర్లకు పంపించాలన్నారు.

స్వచ్ఛమైన క్యాంపస్‌గా నిట్ వరంగల్



నవతెలంగాణ-హనుమకొండ

స్వచ్ఛమైన క్యాంపస్ గా జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్‌ని తీర్చిదిద్దడంలో అధ్యాపకులు కృషి చేయాలని నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. శనివారం నిట్ నందు స్వచ్ఛత ప్రచార కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ అధ్యాపకులు నిట్ ను స్వచ్ఛమైన క్యాంపస్ గా సష్టించడం, విద్యార్థులకు నాణ్యమైన వాతావరణాన్ని అందించే దిశలో పనిచేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిట్ ఆవరణలోని అధిక ప్రాంతాలలో నిర్వహించారు. మరొకసారి నిర్వహించే కార్యక్రమంలో సెలవులో ఉన్న విద్యార్థులు పాల్గొంటారని , ప్రతి నెలా కార్యక్రమాన్ని నిర్వహించడం కొనసాగిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యర్థాలను డస్ట్ బిన్‌లలో పడేసేలాగా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి అవగాహన కల్పిస్తామని, నిట్ ఆవరణలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలతోఅతిత్వరలోసంస్థ దేశంలోని పరిశుభ్రమైన విద్యాసంస్థలలో ఒకటిగా ఉంటుందన్నారు. అనంతరం వాలంటీర్లు అధ్యాపకులచే సంవత్సరానికి 100 గంటల పాటు పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ యాత్రను అడ్డుకునే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గపరిధిలో టీడీపీనాయకులు చేస్తున్న యాత్రను బీఆర్ఎస్ గుండాలు అడ్డుకోవడం పూర్తిగా అప్రజాస్వామికమని అడ్డుకునే నైతిక హక్కు వారికి లేదని పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్ మండిపడ్డారు. శనివారం ఆత్మకూరు మండలంలోని కామారంలో నరేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల యాత్రను అడ్డుకుంటున్నారు అంటే తెలంగాణలో ఎంతటి బరితెగించిన పాలన నడుస్తున్నదో స్పష్టం అవుతుందని.. ప్రజాస్వామ్యం, శాంతి భద్రతల స్థితిని ఈ సంఘటన తెలియజేస్తుందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని టీడీపీని ప్రజలగుండెల్లో నుండి తీసేయడం అసాధ్యమని ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ నిలబడడాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు.ఈ విషయాన్ని గుర్తుంచుకొని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలి అన్నారు. లేనియెడల ప్రజలే మీ ఓటమితో మీకు గుణపాఠం చెబుతారన్నారు.

బోధన సిబ్బంది భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్‌లో బోధన సిబ్బంది కి దరఖాస్తుల కోసం ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్, హిందీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్‌లు బోధించుటకు గంటల ప్రాతిపదికన బోధన సిబ్బంది పోస్టుల భర్తీకి పీజీ పూర్తి చేసి పీజీటీ లేదా బీఈడి పూర్తి చేసిఉండాలని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 30 వరకు ఒరిజినల్, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని తెలిపారు. అనంతరం జూలై 5న డెమో తరగతులు, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కొమ్మాల అంగడిని సందర్శించిన జిల్లా పశు సంచాలకులు



నవతెలంగాణ-మట్టెవాడ

పాడి పశువులను సందర్శించుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతు పైన ఉన్నదని అలాకాకుండా పశువులను కోత ఖార్ఖానాలకు పంపిస్తే ఉపేక్షించేది లేదని వరంగల్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం బాల కృష్ణ అన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల అంగడిని శనివారం తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. గోర్లు, మేకలు, ఎద్దులు, బర్రెల క్రయ విక్రయాలు చేస్తున్న రైతులను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇచ్చి రైతులకు పశు సంపదను ఇస్తున్నదని పాడిపరిశ్రమసుభిక్షంగా ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని గేదలను సంరక్షించాల్సిన బాధ్యత రైతులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గేదెలను ఒకే చోట కట్టివేసిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కబేలాలకు తరలిస్తే చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. కబేలాలకు తరలిస్తే పోలీసుల ద్వారా చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని కొమ్మాల అంగడి పై వైద్యుల పర్యవేక్షణ ఉంటుందని పశువులను రవాణా చేసే క్రమంలో నిబంధనల మేరకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బి.ప్రకాష్, పశు వైద్యులు డాక్టర్ రమేష్ డాక్టర్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పర్వతగిరి సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు.మండల కేంద్రం లోని బక్కి వీరలక్ష్మి ఇంటికి వెళ్ళి ఆమెకు శనివారం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.18వేలచెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాట్లు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశాన్ని ఎంఈవో చదువుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానంగా విద్యార్థులు నమోదుతక్కువ ఉన్న పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటు అంశంపై ఈ సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలకు సర్దుబాటు చేయడం జరిగిందని ఎం ఈ ఓ తెలిపారు.అలాగే ప్రభుత్వం పాఠశాలలకు అన్నిమౌళిక వసతులు, సదుపాయాలు సమకూరుస్తున్నందున ఉపాధ్యాయులు నమోదు,హాజరు శాతం పెంచుకొని ఈ అకడమిక్ సంవత్సరంలో 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఇప్పటి నుండి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి నోడల్‌ఆఫీసర్ లింగారెడ్డి, పర్వతగిరి, కోంకపాక, ఏనుగల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు జలీల్, ప్రేమ్ సాగర్, హైమావతి అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ, నోడల్ ఆఫీసర్, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌లు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో రాగి జావా సరఫరాను పరిశీ లించారు. మధ్యాహ్న భోజన సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 100శాతం విద్యార్థుల హాజరు ఉండే లాగున చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణతను సాధించుటకు అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కేజీబీవీని సందర్శనలో ఎంఈఓ సత్యనారాయణరావు, నోడల్‌ఆఫీసర్ లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెచ్ఎం జలీల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజీయ సల్మా పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన ముస్కుపెంటు ఇటీవలే ఉపాధిహామీ పథకం పనిలో వడదెబ్బతో మతి చెందగా మతుని కుటుంబానికి రూ.2లక్షల విలువ చేసే ఎక్స్‌గ్రేషియా చెక్కును శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మృతుని భార్య సత్యవతికి మృతుని నివాసంలో అందజేశారు. అలాగే సిద్దాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను గిరిధర్‌కు రూ.1 లక్ష చెక్కు, ముస్కు ఇందిరకు రూ.50 వేల చెక్కును, ముస్కు రాముకు రూ.52 వేల చెక్కును లబ్దిదారుల ఇంటికివెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత, ఎంపీడీఓ రామకృష్ణ, వైస్‌ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, జక్కు రమేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పెసరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ జనగాని ధనలక్ష్మి కిరణ్, ఉపసర్పంచ్ చీకటి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-నర్సింహులపేట

జీఎస్ఆర్ న్యూస్ ఛానెల్‌లో పని చేస్తున్న కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌ను బంధించి, పరుష పదజాలంతో అతన్నే కాకుండా మొత్తం ముదిరాజ్ జాతిని తిట్టడం, ముదిరాజ్‌లను అవమాన పరిచినట్లే అని, వెంటనే ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నర్సింహులపేట మండల ముదిరాజ్ సంఘం మండల సంఘం అధ్యక్షులు మంద వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శవ యాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వారు, ఇతరులు ఏదైనా తప్పు చేస్తే లీగల్‌గా చూసుకోవాలని కానీ జాతిని తిట్టి, అవమానపరచడం సరికాదని, తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతికి క్షమాణపలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మంద వెంకన్న, మంద సత్యం, సుంకరి కృష్ణ, సుంకరు ఉప్పలయ్య, మంద సత్యం, సోమయ్య రాజుతో పాటు పాల్గొన్నారు.

గ్రూపు 4 పరీక్షలకు సర్వ సిద్ధం : అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రూపు 4 పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్షాకేంద్రంను సందర్శించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. జులై ఒకటో తారీకు నుండి నిర్వహించబోయే గ్రూపు 4 పరీక్షలపై అదనపు కలెక్టర్ డేవిడ్ ఒక ప్రకటనలో పేర్కొంటూ గ్రూపు-4 పరీక్షలకు జిల్లాలో 14 207 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుచున్నందున 46 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఉదయం 9.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల లోనికి అనుమతిస్తామన్నారు. అదే విధంగా మధ్యహన్నాం 1 గంట నుండి 2.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తామన్నారు. పరీక్షా కేంద్రాలను పర్యటించి మౌలిక వసతుల కల్పనపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆర్టీసీ అధికారులు పరీక్షల సమయాలలో బస్సులను సకాలంలో నడిపే విధంగా అదేశించామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయిం చాలని అధికారులను అదేశించామని తెలిపారు.



మండల సభ బహిష్కరించిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసిలము పార్టీలకు అతీతంగా ఏకాభిప్రాయంతో అందరం కలిసి ప్రజాక్షేత్రంలో ఎంపిటిసిలకు దక్కవలసిన కనీస గౌరవం, నిధులు, విధులు, దక్కకపోవడం మాచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు సైతం మమ్మల్ని గౌరవించకపోవడం శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తూ ఎంపిటిసిలు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులను సమన్వయ పరచక పోవడం మండల అభివృద్ధిని మరిచి వ్యక్తిగత ప్రయోజనాలకే రాజకీయం చేస్తూ ప్రజల కనీస అవసరములను తీర్చలేని గతంలో జరిగిన తీర్మానాలను ఇప్పటివరకు అమలు కాకుండా ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు లేకుండా పోయిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తూ ఎంపిటిసిల అందరముతదుపరి కార్యాచరణను అందరం కలిసి చర్చించి ప్రకటించడానికి వెళ్తున్నామని తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గండి మంగమ్మ-యాదగిరి, ఎంపిటిసిలు లింగాల గణపురం కేమిడి బిక్షపతి కళ్లెం మార్పు కృష్ణవేణి-శ్రీనివాస్‌రెడ్డి, సిరిపురం బర్ల మాధవి-కుమార్, వనపర్తి గోలి రాజిరెడ్డి, నేలపోగుల గుగ్గిళ్ళ నర్సయ్య, కుందారం మందపురం రజిత-ఉపేందర్, చిటూర్ ఎర్ర సోమలక్ష్మి-కుమార్, నవాబుపేట తీగల సిద్దుగౌడ్ ఉన్నారు.

ఎంపీపీ పీఠంపై అవిశ్వాస క్యాంపులో ఎంపీటీసీలు...

లింగాలఘనపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపిపికి ఇంకా ఏడాది ఉండగానే అధ్యక్ష పీఠంపై అవిశ్వాస ప్రకటించి క్యాంపు తరలినట్లు సమాచారం. తొమ్మిది మంది ఎంపిటిసిలు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకుని భువనగిరి ఓ హెూటల్ క్యాంపు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎంపిపి పీఠం కోసం బిఆర్ఎస్ పార్టీ కళ్లెం ,నాగారం,మంథోనిగూడెం, గ్రామాల ఎంపిటిసి మార్పు కష్టవేణి శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపిపి కోసం సంప్రదింపులు ఫలించాయి.

మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి ముద్దసాని పద్మజ వెంకటరెడ్డి పాల్గొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పని తీరుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిప్రసాద్, ఏపీఎం అలం, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదతరులు పాల్గొన్నారు.

పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

క్షమాపణ చెప్పాలని ముదిరాజుల డిమాండ్



నవతెలంగాణ-జనగామ

ముదిరాజుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు ముదిరాజులు జనగామ పట్టణంలోని స్థానిక నెహ్రూ పార్క్ నుంచి చౌరస్తా వరకు పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ శివయాత్రను నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ డాక్టర్ కాల్నల్ మాచర్ల బిక్షపతి, ముదిరాజ్ సీనియర్ నాయకుడు పిట్టల కుమార్, జిల్లా అధ్యక్షులు నీలగట్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజులు మాట్లాడుతూ ముదిపు రాజుల పట్ల కౌశిక్ రెడ్డి అనుచిత వాక్యాలు సరైన కావాలని తీవ్రంగా ఖండించారు. ముదిరాజ్ జాతికి బేసరత్తుగా కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని,లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పాడి కౌశిక్ రెడ్డి ఎక్కడ తిరిగిన ముదిరాజుల చేతిలో చెప్పు దెబ్బల పాల అవుతాడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులుగారు పిట్టల సత్యం ముదిరాజ్,దండు శ్రీనివాస్ ముదిరాజు, మండల అధ్యక్షులు బైక్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో జరిగిన సుభద్ర, రామకృష్ణయ్య హత్యకేసులను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే బచ్చన్నపేట మండల అధికార పార్టీ నేతలు కొంత మంది దొరుకుతారని తుప్పతి శ్రీనివాస్ తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా అధ్యక్షుడు అన్నారు. ఈ హత్య కేసుల ఉదంతంలో సిఐ నాగబాబు హస్తం స్పష్టంగా ఉందని, సుభద్ర హత్యకేసులో పోస్ట్ మార్టం, ఫోరెన్సిక్ నివేదికలను తప్పుదోవ పట్టించి హత్య నిందితులకు అండగా ఉండి న్యాయాన్ని ఖునీ చేశాడని వెంటనే సిఐ నాగబాబును సస్పెండ్ చేసి అతని పై 307 సెక్షన్ కేసు పెట్టి, సిఐతో పాటు జైల్లో ఉన్న నిందితులను విచారిస్తే ఇంకా కొంత మంది బిఆర్ఎస్ నేతలు దొరుకుతారని, ఈ హత్యలు ముమ్మాటికీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అండదండలతోనే జరిగినట్టు అనుమానాలున్నాయని, అవసరమైతే ఎమ్మెల్యేను కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

పోచన్నపేట దుర్గామాత ఆలయంలో చోరీ


నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామ దుర్గామాత ఆలయంలోనీ హుండీలో నగదు, వస్తువులు దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.శుక్రవారం మధ్య రాత్రి ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దుర్గ మాత ఆన్లైన్ పోలీసులు చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలని ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

నకిలీ విత్తనాలు ఎరువులను అరికట్టాలని,నాణ్యతమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీలకు విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని, నకిలీ విత్తనాల ఎరువుల కంపెనీలను గుర్తించి ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా శనివారంకార్యక్రమం నిర్వహించి అనంతరం తహసిల్దార్ ఇమ్మనియల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ విత్తనాలు ఎరువుల వలన రైతాంగ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నకిలీ విత్తనాల ఎరువుల కంపెనీల పేర్లను ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ రైతులను ఉచితంగా విత్తనాలను అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లాలు, కొలిపాక ఐలయ్య, బద్రు, కల్పన, దర్గయ్య, బిక్షపతి, యాకయ్య, వాల్యా, జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



జీపు జాతాను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 16న అదిలాబాద్ నుండి ప్రారంభమైన జీపు జాతా ఈ నెల 27న మహబూబాబాద్‌కు చేరుకుంటుందని, ఈ సందర్భంగా జరిగే సభలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో బి.సంపూర్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తత సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా అంగన్వాడీల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని, దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు జీతాలు పెంచకపోగా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40 శాతం నిధులు తగ్గించిందని విమర్శించారు. అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, టిఏ, డిఏలుతోపాటు సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించడం లేదని, ఆన్ లైన్ పని భారాన్ని పెంచుతున్నదని విమర్శించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ జీపు జాతా జరుగుతుందని, అందురు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం 25 మందితో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారులుగా గుగులోత్ సరోజ, జిల్లా అధ్యక్షులుగా బెస్త సంపూర్ణ, ఉపాధ్యక్షులుగా తిరుపతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్నేహాబిందు, సహాయ కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా నీలాదేవితో పాటు మొత్తం 25 మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నికైనారు. ఈ సమావేశంలో నాయకులు సుజాత, శివకుమారి, మంగమ్మ, ఉపేంద్ర, లలిత, శ్రావణి, పద్మ, అనురాధ, సరస్వతి, చంద్రకళ పాల్గొన్నారు.



ఇండోర్ పారిశుద్ధ్య కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిల్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండోర్ స్టడీ టూర్‌లో భాగంగా శనివారం చెత్త తరలింపు కేంద్రం, పొడి చెత్త నిర్వహణ కేంద్రం, నిర్మాణ కూల్చివేత ప్రక్రియ ప్లాంట్‌లను మహబూబాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గం అధికారులు పరిశీలించారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీలో అవలంభిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలను అధ్యయనం చేయుటకు మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి నేతత్వంలో నిర్వహించిన ఇండోర్ స్టడీ టూర్ అధ్యయన యాత్రలో భాగంగా శనివారం ఇండోర్ సిటీలోని చెత్త తరలింపు కేంద్రం, పొడి చెత్త నిర్వహణ సెంటర్, నిర్మాణ కూల్చివేత ప్రక్రియ ప్లాంట్‌లను వార్డు కౌన్సిలర్లు, అధికారులు సందర్శించి అక్కడ అవలంభిస్తున్న విధానాలను నిర్వాహకులను అడిగి తెలుసుకొని అధునాతన పద్ధతులతో జరుగుతున్న నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వివరిస్తూ ఇండోర్‌లో 85 వార్డులు, 19 జోన్లు, 10 చెత్త తరలింపు కేంద్రాలు ఉన్నాయని ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 10, 400 కార్మికులు పనిచేస్తున్నారని అలాగే ఇండోర్ పట్టణంలో 700 పారిశుద్య వాహనాలతో ప్రతీ ఇంటికి నిత్యం చెత్త సేకరణ జరుగుతుందని సేకరించిన చెత్తను సమీపంలో ఉన్న చెత్త తరలింపు కేంద్రానికి తీసుకొచ్చి తడి, పొడి వేరు చేసి అక్కడి నుండి నిర్వహణ సెంటర్లకు తరలించడం జరుగుతుందని, పొడి చెత్త నిర్వహణ కేంద్రంలో ప్లాస్టిక్ బాటిల్స్, పేపర్, ఇనుము, వంటి మెటీరియల్స్ ను వేరు చేయడం జరుగుతుందని అలాగే సీ అండ్ డీ నిర్మాణ కూల్చివేత ప్రక్రియ ప్లాంట్‌లో కూల్చివేసిన వ్యర్థాల నుండి కాంక్రీట్, ఇనుము, ఇటుకలను వేరు చేసి రీసైక్లింగ్ చేసి నూతన కట్టడాల కొరకు వినియోగించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పర్యటనలో డీఈ ఉపేందర్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సానిటరీ అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు.



యాంత్రిక పద్ధతుల అనుసరించాలి : ఏఈఓ రామకృష్ణ

నవతెలంగాణ-నర్సింహులపేట

కలుపు వచ్చిన తరువాత యాంత్రిక పద్ధతులు, అంతర కృషి, జీవ నియంత్రణ, రసాయన పద్ధతుల ద్వారా నివారించుకోవాలని ఏఈఓ రామకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు అవగాహన కల్పిస్తూ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పండిస్తున్న వాణిజ్య పంటల్లో పత్తి పంట ముఖ్యమైనది. పత్తి పంటను నల్ల రేగడి నేలల్లో వర్షాధారంగానూ,తేలిక నేలల్లోనీటి వసతితో పండిస్తున్నారు. పత్తి పైరు ముఖ్యంగా వర్షాధారంగా పండించబడడం, వాతావరీలంలో ఒడిదుడుకులు ఉండడం, పైరు మొదటిదశలో పెరుగుదల చాలా నెమ్మదిగా ఉండడం, సాళ్ళ మధ్య దూరం ఎక్కువగా ఉండడం, ఎరువులు అధికంగా వాడడం వల్ల కలుపు ఎక్కువగా రావటానికి అవకాశం ఉంటుంది. పత్తి మొక్కలతో పోటీపడి కలుపు మొక్కలు నీరు, పోషకాలు, వెలుతురు గ్రహించి పత్తి మొక్కల పెరుగుదలను, తగ్గించి తద్వారా దిగుబడులు తగ్గిస్తాయి.కలుపు మొక్కలు పత్తి మొక్కకంటే 5-6 రెట్లు ఎక్కువ నత్రజని, 5-12 రెట్లు ఎక్కువ భాస్వరం, 2-5 రెట్లు ఎక్కువ పొటాషియం పోషకాలను గ్రహిస్తున్నట్లు పలు పరిశోధనల్లో తేలింది. ఇంతేకాకుండా చీడపీడలకు, అవాసాలుగా ఉంటాయి. దీనివల్ల దాదాపు 50-80 శాతం వరకు పత్తి దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. కలుపు మొక్కల కారణంగా, పోషకాలు సరిగా అందకపోవడంతో పత్తి నాణ్యత కూడా తగ్గుతుంది. తద్వారా పత్తి రైతుకు సాగు ఖర్చు పెరిగి నికరాదాయం తగ్గుతుంది.గరిక, తుంగ, దర్భగడ్డి, నేల ఉసిరి, ఉత్తరేణి, పాయలాకు, తుత్తురు, బెండ, వయ్యారి భామ, లింగ మిరియాలు, గురివి, ఆమడకాయ, పిచ్చి తోటకూర, చెంచలి, గల్దేరు కాడ, పారాశి కంప, పాలకాడ మొదలగునవి. పత్తి విత్తిన మొదటి 60 రోజుల కలుపుకు చాలా కీలకం. ఈ దశలో కలుపు నివారించుకోలేకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయి. సాధారణంగా తొలిదశలో కలువు నివారణ జరిగినట్లయితే పత్తి మొక్కలో ఎదుగుదల ఉంటుంది. పత్తి విత్తిన మొదటి దశలో గట్ల మీద పెరిగే కలుపు మొక్కలైన వయ్యారిభామ, పిచ్చి బెందలు, రసంపీల్చు పురుగు పిండినల్లికి అవాసాలుగా మారుతాయి. తరువాత పత్తిని ఆశించి తీవ్ర నష్టాన్నికలిగిస్తాయి. వేసవిలో లోతు దుక్కులు దున్నడం ద్వారా, స్టేల్‌సీడ్ బెడ్ టెక్నిక్‌ను అనుసరించడం ద్వారా పొలంలో కలుపు రాకుండా నివారించవచ్చు. అంటే పంట వేయడానికి ముందు నేలపై తేలికగా నీరు పారించినట్లయితే తొలకరి వర్షాలకు కలుపు విత్తనాలు మొలుస్తాయి. ఈ మొలిచిన కలువును పొలంలో బాగా కలియదున్నడం ద్వారా లేదంటే కలుపు మందు ద్వారా గానీ నివారించుకోవాలి. అనంతరం పత్తి విత్తుకున్నట్లయితే కలుపు ఉధృతి తగ్గుతుంది. కలుపు వచ్చిన తరువాత యాంత్రిక పద్ధతులు, అంతర కృషి, జీవ నియంత్రణ, రసాయన పద్ధతుల ద్వారా నివారించుకోవాలి. పత్తిలో కలుపు రాకుండా ఉండడానికి విత్తే ముందు ఫ్లక్లోరాలిన్ 45 శాతం ఎకరాకు లీటరు చొప్పున పిచికారి చేసి భూమిలో కలియదున్నాలి. ఇలా వీలుకానప్పుడు పత్తి విత్తిన వెంటనే పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు 1.3-1.6 లీటర్లు, 200లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి. విత్తిన 15-20 రోజులకు అలాకాకుంటే 45-50 రోజులకు అరకలను ఉపయోగించి అంతర కృషి చేయడం ద్వారా కలువు నివారించుకోవాలి.సాధారణంగా పత్తిలో అంతరకృషి చేసి మనుషుల చేత కలుపుతీయించడం వల్ల కలుపు నిర్మూలించబడి, నేల గుల్ల బారుతుంది.తద్వారా మొక్క పెరుగుదల కూడా బాగుంటుంది. కలుపు తీతకు గానీ అవకాశాలు లేనప్పుడు కలుపు మందులను వినియోగించి కలుపు నివారణ చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇటీవల కాలంలో వ్యవసాయ కూలీల కొరత ఏర్పడడం కూలీల వేతనాలు పెరిగిన దష్ట్యా కలుపు మందుల వాడకం పెరిగింది.పత్తిలో విత్తిన 25-30 రోజులకు కలుపు తీతకు వీలుకానప్పుడు గడ్డిజాతి కలుపు నివారణకు, పైరథయోబ్యాక్ సోడియం 250 గ్రా. మరియు క్విజలోఫాప్ ఇథైల్ 400 గ్రా, 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ కలువు మందులు పత్తి పైరు మీద పడినా ఏ హాని జరుగదు. అలాగే పారాక్వాట్ 24 శాతం 5 మి.లీ. లీటరు నీటకి కలిపి పత్తి పైరుపై పడకుండా వరుసల మధ్య కలుపు మీద మాత్రమే. పడేటట్లు పిచికారి చేయాలి. రైతులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి, అల్వాల నవీన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



రజకులకు రిజర్వేషన్ కల్పించాలి : పున్నం సారయ్య



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలలో రజక వృత్తిదారులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్‌కు రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పున్నం సారయ్య మాట్లాడుతూ రజకలు వృత్తిని కోల్పోయి వలస వెళ్లి పట్టణాలలో కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకు వెల్లదీస్తున్నారన్నారు. అలాంటి రజకులను గుర్తించి ప్రభుత్వం అందజేసే పథకాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దోబీగాట్ల నిర్మాణాలు ప్రతి గ్రామంలో మంజూరు చేసి ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఇండ్లు లేక కిరాయి ఇళ్లలో నివసిస్తూ కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రెండు పడకగదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుల వృత్తిదారులకు రుణాలు మంజూరు చేసే నిర్ణీత గడువులో సర్వర్ డౌన్ల కారణంగా దరఖాస్తు చేసుకోలేకపోయారని, మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. వినతి పత్రం స్వీకరించిన తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మీసమస్యలను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ దృష్టికి తెలియజేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తొర్రూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గోవధ జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్, టీటీడీ సభ్యుడు కమలేష్ దాస్ మహారాజ్‌లు పేర్కొన్నారు.శనివారం మండలంలోని జీకే తండాలో సోమేశ్వర గోశాల ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ గోవధకు పాల్పడినా,సహకరించినా వారు చట్టరీత్యా శిక్షార్హులేనని, గోవధ నిషేధ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు.ఈ చట్టాన్ని అతిక్రమిస్తే ఆరు నెలల జైలు, రూ.వెయ్యి వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీన బక్రీద్ సందర్భంగా గోవధకు పాల్పడకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక స్క్వాడ్లను, చెక్ పోస్టులు, ఎంట్రీ పాయింట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర గోశాల అధ్యక్షుడు అజ్మీర సంతోష్, ప్రతినిధులు లకావత్ భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



విజయలక్ష్మి పాదయాత్రకు విశేష స్పందన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సత్యనారాయణపురం, సింగారం, గంధంపల్లి, సంతులాల్ ఫోడ్, ఇంద్రనగర్ కాలనీలో శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి కిషన్ నాయక్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరిస్తూ ప్రజల కష్టాలు, బాధలు, సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు మేళతాళాల తోటి ఘనంగా స్వాగతం పలికారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విజయలక్ష్మి కిషన్ నాయక్ విస్తత ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోని కెసిఆర్ ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. ఇలాంటి దొంగ రాజకీయ నాయకులకు రాష్ట్ర ప్రజలు త్వరలోనే సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలకు విముక్తి లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికలలో ప్రజల బ్రహ్మరథం పడుతారని తెలియజేశారు. ఈ పాదయాత్రలో గ్రామ ప్రజలు భూక్య పంతులు నాయక్, లక్ష్మణ్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు గోపాల్ నాయక్, భోగ్య, బాదావత్ బిచ్చ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శనిగపురంలో వనభోజన మహోత్సవం



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామంలో శనివారంనాడు వనభోజన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతియేటా మగశిర కార్తె రెండో శనివారంనాడు గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా కులమతాలకతీతంగా జరుపుకుంటారు. గ్రామంలో గుట్టపై నెలవైవున్న అతిపురాతనమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజాప్రతినిధులతో పాటు మహబూబాబాద్ టౌన్ సీఐ సతీష్ చౌదరి, సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి బీసీ రాష్ట్ర నాయకులు శంతన్ రామరాజు శాలువతో సత్కరించారు. పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు స్వామివారిని నివేధించుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో పూజారులు అక్కినపల్లి అశోక్, శ్రీనివాసాచారితో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంకి 6 లక్షలు మంజూరు చేయాలి

సీపీఐ డిమాండ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గృహలక్ష్మి పథకంకి ఇళ్ల నిర్మాణానికి 6 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఐదు లక్షలతో డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని విమర్శించారు. సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశపడ్డ నిరుపేద ప్రజలపై ప్రభుత్వం నీళ్ల చల్లిందన్నారు. తాజాగా గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకొనుటకు మూడు విడతలుగా మూడు లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఇల్లు నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇటుక, ఇనుము విపరీతంగా రేట్లు పెరిగాయని ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలతో ఇల్లు నిర్మించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గతంలో డబుల్ బెడ్ రూమ్‌కు 5 లక్షల రూపాయలు కేటాయించి ప్రస్తుతం మూడు లక్షలు కేటాయించడం సబబు కాదన్నారు. నిజంగా ప్రభుత్వానికి నిరుపేదలకు ఇల్లు కట్టించాలనే తపన ఉందా? అని అన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణానికి ఆరు లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇల్లు నిర్మాణానికి అవసరమైన వస్తువులను ప్రభుత్వమే పంపిణీ చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసు సాయిచరణ్, పిన్నోజు బాలాచారి పాల్గొన్నారు.

జీపీల సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలంలోని మాదాపురం, ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో భాగంగా శనివారం ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు తమ గ్రామాల సమస్యలను సర్వ బృందం ముందు వెల్లడించారు. తమ గ్రామాల్లో కట్టుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు బిల్లులు రావడం లేదన్నారు. గ్రామాలలో కాలనీలలో మిషన్ భగీరథ కొత్త పైపులై వెయ్యలేదు పాత పైపులు ఉన్న గృహాలకే కొత్త కనెక్షన్ ఇచ్చారని పైపులైన్ లేని గ్రామాల కాలనీల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు గ్రామాలలో చేపట్టిన ఉపాధి పనులు చేసినప్పటికీ సంవత్సరం నుండి డబ్బులు రావడం లేదు అని ప్రజలు మొరపెట్టుకున్నారు. తండాలలో గృహ నిర్మాణం చేస్తుండగా గ్రామపంచాయతీ అనుమతి లేదనికరెంటు మోటార్ల కనెక్షన్ తొలగించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 100 యూనిట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పినప్పటికీ తమ గ్రామాల్లో అమలు చేయడం లేదని తెలిపారు. గ్రామాలలోని వివిధ కాలనీలలో మురికి కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే నీళ్లు వస్తున్నాయని చెత్తాచెదారం పేరుకుపోతుందని అంటూ వ్యాధులు పగులుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్న మురికి కాలువలో మట్టి చెత్తాచెదారం తొలగించడం లేదని తెలిపారు. తమ గ్రామాల్లో అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ గహాలు రాలేదని బీసీ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బందు కూడా తమ గ్రామస్తులకు దక్కలేదన్నారు. విద్యుత్ బిల్లును చెల్లించడం లేదని గిరిజన మహిళ పై కేసులు బనాయించారని కరెంట్ కనెక్షన్ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ గ్రామాల ప్రజలు మరికొన్ని సమస్యలపై ప్రజాసంఘాల బృందానికి తమ గోడు వెళ్లబోసుకున్నారు.గ్రామస్తులు విన్నవించిన సమస్యలను ప్రజా సంఘాల నాయకులు సానుకూలంగా విన్నారు.ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ మాజీ ఇస్లావత్ సుక్క, బోడ విజయ, ఇస్లావత్ పద్మ, సురేష్, లక్ష్మి, పంది శ్రీను, వెంపటి యాకయ్య, రామస్వామి పాల్గొన్నారు.

వసతి గృహాన్ని వేరే భవనంలోకి మార్చాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని వేరే భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఇంచార్జ్ ఎంఆర్వో రఫీ ఉద్దిన్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎస్సీ బాలికల హాస్టల్‌కి సొంత భవనం లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానితో పాటు ఉన్న పాత భవనం వర్షం పడితే కురవడంతో పాటు ఆ భవనం పెచ్చులు ఊడి విద్యార్థినిలు మీద పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కురవీ మండలం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్న కనీసం హాస్టల్‌కి సొంత భవనం లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న భవనం బీఆర్ఎస్ నాయకుడిది కావడం వల్ల భవనంలో ఎన్ని సమస్యలు ఉన్న దాంట్లోనే కొనసాగిస్తున్నారు అని విమర్శించారు. తక్షణమే వేరే భవనంలోకి మార్చకుంటే విద్యార్థులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతిబసు మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళి మండల నాయకులు వాసు గణేష్ ప్రవీణ్ మహేష్ ఉపేందర్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నారాయణపురం రైతులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గతంలో 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలనే డిమాండ్తో హైదరాబాదులోని సిసిఎల్ఏ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న రైతులను కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నారాయణపురం గ్రామానికి చెందిన 25శాతం రైతులకు ఇటీవల పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయగా రైతుబంధు రైతు బీమా దరఖాస్తు కోసం వ్యవసాయ పోర్టల్‌లో అనుమతి లభించింది. అయితే నారాయణపురం రైతుల్లో కేవలం 25 శాతం మంది రైతులకే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేశారని, ఇంకా మంది 75% మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయలేదని దీంతో రైతుబంధు రైతు బీమా పొందలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును హైదరాబాదులోని సిసిఎల్ఏ అధికారులకు వివరించడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడం సరైనది కాదని మండిపడ్డారు. అధికారులు స్పందించి తక్షణం గతంలో నారాయణపురం గ్రామంలో నిర్వహించిన సర్వే ఆధారంగా అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసి ఈ రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయాలని రైతులు అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.



రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

రైతుబంధు సాయం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం రైతుబంధు నగదును ఈనెల 26 నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీ వరకు కొత్తగా పాస్‌పుస్తకాలు పొందిన రైతులు, బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వని వారు, గతంలో ఇచ్చిన బ్యాంక్ ఖాతా క్లోజ్ అయిన వారు, బ్యాంకుల విలీనంతో అకౌంటు నంబర్ మారిన రైతులు ఈనెల 25లోగా వారి పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు ఫారంతోపాటుగా పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ జిరాక్సులు అందజేయాలన్నారు.

ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు అమ్మకాన్ని నిషేధించాలి



నవతెలంగాణ-గార్ల

విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి విద్యని వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ డిమాండ్ చేశారు. ప్రయివేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూళ్లను నియంత్రించాలని, ప్రయివేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను నియంత్రించాలని నిర్మలా స్కూల్ గుర్తింపు ని రద్దు చేయాలని నిర్మల స్కూల్ పాఠశాల నడిపిస్తున్న బక్ స్టాల్ ఎదుట శనివారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని,విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం మా పాఠశాలలో చదివే విద్యార్థులు మేము నడిపిస్తున్న బుక్ స్టాల్ లోనే బుక్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రుల పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.లేని యడల విద్యార్థులకు టీసిలు ఇస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.విద్యారంగాన్ని వ్యాపారం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టడానికి జిల్లా అధికారులు ఒక ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ

రాజీవ్ గాంధీ యూత్ అన్‌లైన్ క్విజ్ పోటీల ప్రచారం



నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకా గాంధీ ప్రవేశ పెట్టిన యూత్ డిక్లరేషన్ లో భాగంగా యువత మేధోశక్తిని పెంపొందించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జూలై 2 వ తేదిన నిర్వహించే రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటిషన్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు కోరారు.రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటిలను జయప్రదం చేయాలని మండలంలోని గోపాలపురం గ్రామంలో శనివారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా నిర్వహించే ఈ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొనేందుకు జూలై 1 తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షుడు ఎంఎ జలీ ల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఎంపిటిసి ధనియాకుల రాజాకుమారి,నాయకులు కోటేశ్వరావు, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, హరీష్, రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రైతు గోడు పట్టని పాలకులు

ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతు అరిగోసలు పడుతున్న పాలకులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ ఆరోపించారు. శనివారం మండలంలోని పాంనూర్ గ్రామంలో పంట పొలాలు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిలబడితే తాకే ఎత్తులో కరెంటు తీగలు వేలాడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వర్షాకాలం పంటలు పండించే సమయంలో ఈ లాంటి పరిస్థితులు ఉంటే ఎలాగని, రైతులు పంటలు ఎలా పండిస్తారని ప్రశ్నించారు. ప్రమాదం సంభవించినప్పుడు మాత్రమే మేలుకొనే అధికారులు, నాయకులు, అధికార పార్టీ నేతలకు దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాలు తప్పా, తద్వారా ప్రజలకు ఒరిగేదేమీ లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతుల పక్షాన నిలిచి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డివిజన్ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు పరిష్కరించకుండా పాదయాత్రలు చేయడం ఎందుకని అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదిగినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. చిల్పూర్ కస్తూర్బా బాలికల పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అదనంగా వైద్య సిబ్బందిని నియమించాలని సూచించారు. కేవలం అధికార యావ తప్ప ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఒకరినొకరు విమర్శించుకోవడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకుడు అధికార పార్టీలో కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి, పోలేపల్లి సంపత్ రెడ్డి, తాళ్లపల్లి విజయ్, మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్, నరసింహారెడ్డి, కోల శ్రీనివాస్, కుంభం ఉపేందర్, రాములు, సదానందం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి : రాము



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ, మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలు ప్రభుత్వ నిబంధనల మేరకే నడుచుకోవాలని మండల ఇన్చార్జి విద్యాధికారి రాము తెలిపారు. శనివారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో మండల ఇంచార్జ్ విద్యా శాఖ అధికారి గుగులోత్ రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఉద్దేశించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నడుచుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల ఆవరణంలో అమ్మ వద్దని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధన మేరకు పాఠశాల ఫీజు వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన ఫీజులు మాత్రమే తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేయవద్దని హెచ్చరించారు. పాఠశాలల రవాణా కు ఉపయోగించే బస్సులను ఫిట్నెస్ చేయించుకోవాలని, హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్ను మాత్రమే నియమించుకొని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని, పాఠశాలలో తరగతి గదులలో అధిక సంఖ్యలో విద్యార్థులను కూర్చోబెట్టొద్దని, కేటాయించబడిన సెక్షన్లను మాత్రమే మెయింటెన్ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేసినారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ నలంద పాఠశాలకు ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు ఎలాంటి అనుమతులు లేవని, దానికి సంబంధించిన అప్లికేషన్ ఫైల్ కూడా మా వద్ద పెండింగ్లో లేదని వారు ఎలాంటి ఓపెనింగ్ ఫైల్ లాంటి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదని కావున విద్యార్థుల తల్లి దండ్రులు శ్రీ నలంద పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతిల తల్లిదండ్రులు ఈ పాఠశాలలో చేర్పించి ఆందోళనకు గురి కావద్దని, పై నిబంధనలను పాటించని ఎడల శ్రీ నలంద పాఠశాల పై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు విస్తృత ఉపాధి

ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుట్టు శిక్షణతో మహిళలకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు.మండలంలోని నాంచారి మడూరు గ్రామ రైతు వేదికలో సెర్ప్, స్త్రీనిధి సంస్థల ఆధ్వర్యంలో రెండో విడత ఉచిత కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. నాంచారి మడూర్, గుడిబండ తండా, వెలికట్టె, భోజ్యా తండా, పెద్ద మంగ్యా తండా, హచ్చు తండా, కొమ్మనపల్లి తండా తదితర గ్రామపంచాయతీలకు చెందిన 50 మంది మహిళలకు ఎంపీపీ, జెడ్పీటీసీలు కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టుశిక్షణ సౌలభ్యంగాను, ఆదాయ మార్గం గాను, కుటుంబ అవసరాలను తీర్చేదిగా ఉంటుందని తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో ఈ ప్రాజెక్టును రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయోగాత్మకంగా పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.5.10 కోట్లతో ప్రారంభించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని తెలిపారు.కుట్టు శిక్షణ అందించి విలువైన మిషన్లను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ పొందిన మహిళలకు సంఘంలోని టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టెశ్యాంసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమ ర్తి సీతారాములు, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కే అంకూస్, సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, మాలోతు కాలు నాయక్, లకావత్ శోభన యాకూబ్, జాటోతు శారద రమేష్, గుగులోతు సరస్వతి, నాయకులు పోసాని రాములు బత్తుల యాకయ్య, బానోతు బిక్షపతి, ఏపీఎం ఉపేందర్, సీసీ ఉషారాణి, శిక్షకురాలు సజన, వీవోఏలు మమత, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

మోదీ తోనే సుస్థిరపాలన : సద్ది సోమిరెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇంటింటికి బిజెపి మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 9 సంవత్సరాలలో సాధించిన విజయాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశంతో ఈరోజు పోచన్నపేట గ్రామంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డిగ్రామ ప్రజలను కలిసి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన పక్కదారి పట్టిస్తున్నాడన్నారు. వెంటనే ఈ అవినీతి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణే ష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల నాయకులు గడ్డోజు రవి, జంజాల సురేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు జలాలను అందించాలి

ర్యాలీగా తరలి వెళ్లిన నాయకులు



నవతెలంగాణ-బయ్యారం

12 శతాబ్దంలో కాకతీయులచే నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు బయ్యారం, గార్ల మండలాల ఆకలి తీర్చే అన్నపూర్ణగా పేరు గాంచిందదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా పాతిక వేల ఎకరాలకు సాగునీరందిస్తున్న పెద్ద చెరువు పై ప్రభుత్వాలకెప్పుడూ చిన్నచూపేనని ప్రభుత్వాలెన్ని మారినా పథకాలెన్ని పెట్టినా బయ్యారం చెరువు అభివృద్ధికి నోచుకోలేదని, బయ్యారం చెరువు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు జాబితాలో చేరిందని, ఇక చెరువుకు నిధుల వరద వస్తుందని మురిపించి మూడు దశాబ్దాలు కావస్తున్నా చెరువు అభివృద్ధికి నేటికీనయాపైసా కేటాయించిన నాధుడే లేడని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు జలాలను అందించాలని, పెద్ద చెరువు, తులారం కాలువల శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని ప్రధాన డిమాండ్‌తో శనివారం మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనాలపై రైతు సంఘాల నాయకులు, రైతులు ర్యాలీగా బయలుదేరివెళ్ళి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ 1997లో ఈ చెరువు మీడియం ఇరిగేషన్ లోకి మారిందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించగా, మీడియం జాబితాలో బయ్యారం చెరువు లేదని 2004లో ఆనాటి జిల్లా కలెక్టర్ ప్రకటించాడని, హలో అటు ఇటు గాకుండా మిగిలిపోయిన బయ్యారం చెరువు ఇటు మైనర్ ఇరిగేషన్‌కు వచ్చే మిషన్ కాకతీయ నిధులకు, అటు మీడియం ఇరిగేషన్ అయితే వచ్చే ప్రభుత్వ నిధులకు నోచుకోకుండా పాలకుల నిరాదరణకు గురవుతుందని, ఒక్కసారి నిండితే రెండు పంటలు పండే స్థితి నుండి ఇప్పుడు రెండు సార్లు నిండినా ఒక్క పంటకు గ్యారెంటీ లేని స్థితికి చేరుకొందని అన్నారు. కాల్వలు పూర్తిగా శిథిలమై చెరువులో నీరు పంటచేలకు అందకుండా వధాగా ఏటి పాలౌతున్నదని, రైతుల పన్నుల ద్వారా జమవుతున్న ఓ అండ్ ఏం నిధులను కూడా కాల్వల తాత్కాలిక మరమ్మతులకు ఉపయోగించకుండా తీరా నాట్లు మొదలైన దాకా చూసి ప్రజా ప్రతినిధులు తన బినామీల ద్వారా తూతూమంత్రంగా నిండా నీళ్ళున్న కాల్వలలో జేసీపీతో లొడపెపట్టి ఆ డబ్బులను కాజేస్తున్నారన్నారు. ఇక చెరువు నీటిని కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు రైతులను, కాల్వలను పట్టించుకోకుండా చెరువు చేపల కాంట్రాక్టర్ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి వారుచెప్పినట్లు చేస్తున్నారని, అవకాశం వున్నా తైబంది ఇవ్వకుండా చేపలు పెరగడానికి నీళ్ళను నిల్వ వుంచటం, వ్యవసాయ సీజన్ సమీపిస్తూ పశుపక్ష్యాదులు నీటికి అల్లాడే రోజుల్లో నీటిని నిల్వ చేయకుండా చేపలు పట్టడానికి వీలుగా తూములు బార్లా తెరిచి నీటిని ఏటికి వదిలేయటం చేస్తున్నారని, దీని పై రైతులు నెత్తినోరు మొత్తుకొంటున్నా, పత్రికలు, టీవీలు ఘోషిస్తున్నా, రైతులు సాక్షాత్తూ జిల్లా మంత్రికి మొరపెట్టుకున్నా ఇరిగేషన్ అధికారుల తీరు మారటం లేదంటే దీని వెనక వున్న మతలబేంటో అర్థం చేసుకోవాలన్నారు. ఇక బంగారు తెలంగాణలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల ద్వారా ఇల్లందు నియోజక వర్గం సస్యశ్యామలమవుతుందని, బయ్యారం చెరువు గోదావరి నీటితో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారి వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని ఊరించినవన్ని ఉత్త మాటలే అయ్యాయని, రోళ్ళపాడు చెరువులో స్వయాన ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలు గడచినా నేటికీ నియోజక వర్గంలో ఒక్క ఎకరానికి నీళ్ళిచ్చిన పాపాన పోలేదని, పైగా సీయం శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువుతో సహా బయ్యారం చెరువును, గార్ల బయ్యారం మండలాలను డిజైన్ నుండి తొలగించి సుదూర మెట్ట ప్రాంతానికి నీళ్ల తీసుకెళ్ళే విధంగా డిజైన్ మార్చి పనులు చేసుకుపోతున్నా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నోరు మెదపడం లేదన్నారు. వీరికి టికెట్ల ఆశ గెలుపు ధ్యాస తప్ప ప్రజల గోస పట్టడంలేదని, బయ్యారం ఏజన్సీలో ఎలాంటి సాగునీటి వసతులు లేక వర్షాధారంపై ఆధార పడుతున్నారని, వర్షాలు అనుకూలంగా పడక ఏటా చేతికొచ్చే దశలో పైర్లు నిలువునా ఎండిపోతున్నాయని అన్నారు. పూర్తిగా ఎత్తిపోతుల ప్రాజెక్ట అయిన సీతారామ ద్వారా మండలంలోని ఏజెన్సీ, మైదాన గ్రామాలన్నిటికీ సాగునీటి సౌకర్యం కల్పించవచ్చునని, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి దీని నుండి తులారం ప్రాజెక్టుకు నీరందించటం ద్వారా మైదాన గ్రామాలన్నిటకీ సాగు నీరు అందించవచ్చని అన్నారు. కాని కేసీఆర్ ప్రభుత్వం తలాపున వున్న గోదావరి నీటిని ఈప్రాంతానికి ఇవ్వకుండా బయట ప్రాంతాలకు తరలిస్తూ ఏజన్సీ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వంలో బాగస్వాములుగా వున్న ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని అన్నారు. దీనికోసం అధికారులపై, ప్రజాప్రతినిధులపై ప్రజలు వత్తిడి పెంచాల్సిన అవసరం వుందని, సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బయ్యారం చెరువు అభివృద్ధి కోసం, బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు నీటిని సాధించటానికి రైతాంగం పోరాడాలని పిలుపు నిచ్చారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ కేసీఆర్ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటుందన్నారు. తెలంగాణకు అత్యధిక జాతీయ రహదారులు ఇచ్చింది మోదీ ప్రభుత్వమేనన్నారు. ఆర్థికంగా ఎక్కువమంది చిరు వ్యాపారులకు ముద్రా లోన్ ద్వారా ఉత్పదకరంగాని పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు బచ్చు సురేష్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజ్ కుమార్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వేరేపుగొండ రవితేజ బీజేపీ నాయకులు పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, కొమ్ము రాజు, కాగు నవీన్, భాగాల నవీన్ రెడ్డి, దుంపల సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

వాస్తవాలు వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు,అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆందోళన కలిగించేలా సున్నితమైన అంశాలకు సంబంధించి సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేసే వారిపై, షేర్ చేసే వారిపై, ఆయా గ్రూప్ అడ్మిన్లపై నిఘా ఉంచామని ఎస్సై తెలిపారు. ప్రజల మధ్య వివాదాలు సృష్టించేలా, తప్పుడు ప్రచారం చేపట్టే వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కరపత్రాలతో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో బిఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ అన్నారు. మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ అధ్వర్యంలో కరపత్రాలతో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పార్టీ బిజెపి అని ప్రజల కు, యువతకు, మహిళలకు, వృద్ధులకు ఇలా ప్రతి ఒక్కరికి వారి అవసరాలకు అనుగుణంగా పథకాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆగడాలను తట్టుకోలేక ప్రజలు విసిగి పోయారని రాష్ట్రంలో జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు జంపాల శ్రీను, బుచ్చిబాబు, గుగులోత్ దేవా, చిరంజీవి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చిరు వ్యాపారాలకు 26న వేలం పాట

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న వేట వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో చిరు వ్యాపారాలు చేసుకునేందుకు ఈ నెల 26న సోమవారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవితా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొబ్బరి చిప్పలు, బొమ్మల అమ్మకం, స్వీట్లు, కిరాణాం, కూల్ డ్రింక్స్, టెంట్ సామాగ్రి తదితర వ్యాపారాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో నియంత్రత్వ, నిరంకుశ పాలన కొనసాగుతుందని, దొరల, గడీల కోటలు బద్దలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ నేతత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా పేదల కష్టాలు, కన్నీళ్లు స్వయంగా చూసి వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, తొర్రూరు మండల అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి : నరేష్ ముదిరాజ్

నవతెలంగాణ-పెద్దవంగర

ఖబర్దార్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ముదిరాజుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కనుకుంట్ల నరేష్ ముదిరాజు హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముదిరాజులపై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీని సీఎం కేసీఆర్ వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

కోరం లేక మండల సర్వ సభ సమావేశం వాయిదా

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల ప్రాదేశిక సభ్యుల కోరం లేకపోవడంతో మండల సర్వేసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ చెట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి ప్రకటించారు. శనివారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరగాల్సిన మండల సభకు ఎంపిటిసి సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలపై స్థానిక బిజెపి నాయకులు శనివారం విస్తత ప్రచారం నిర్వహించారు. మండలం లోని పస్రా గ్రామంలో బూత్ నెంబర్ 74 లో బూత్ అధ్యక్షుడు మద్దినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు పాల్గొని భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల అభివద్ధి కార్యక్రమాలను ఇంటింటా ప్రచారంలో భాగంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో అధికార పార్టీ వల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధిక భాగం కేంద్రమే బరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సోమల్లు, వీరబోయిన సతీష్, బొంతల రాజు, కేశ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-గణపురం

ముదిరాజ్‌లను జర్నలిస్టును బిఆర్ఎస్ పార్టీఎంఎల్సి పాడి కౌశిక్ రెడ్డి నానా బూతులు తిట్టనందుకుగాను బేషరతుగా క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార అహంకారంతో పాడి కౌశిక్ రెడ్డి ఉన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. ముదిరాజ్ జాతికి జర్నలిస్టులకు క్షమాపణ చెప్పితీరాలని పాడి కౌశిక్ రెడ్డి పై చట్టపరంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కోల్ బెల్ట్

స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న జయశంకర్ జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల 8,9,10 వ తరగతి విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికారి అజ్మీర తుకారం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు, విద్యార్థినీ, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ప్రతిభను చాటి బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.

విద్యతో అసమానతలు దూరం


సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



నవతెలంగాణ-ములుగు

విద్యతోనే సమాజంలోని వివక్షత, అసమానతలు దూరం అవుతాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల కార్యక్రమానికి తస్లీమా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలు వేసిన అనంతరం తస్లీమా మాట్లాడుతూ ఆధునిక యుగంలోనూ విద్య, వైద్యంతో పాటు కనీస అవసరాలకు జనజీవన స్రవంతికి దూరంగా దట్టమైన అడవులలో నివసిస్తున్న ఆదివాసీలు గ్రామాలకు దగ్గరలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే విద్య వైద్యంతో పాటు అన్ని వసతులు సమకుర్చుకోవచ్చని అన్నారు. సమాజంలో అసమానతలను రూపుమాపడానికి చదువొక్కటే మార్గమని,ఆదివాసీ గిరిజన పిల్లలకు చదువు నేర్పిస్తున్న భీం చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ సభ్యులను తస్లీమా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రేమలత,చైతన్య, ఇస్రం సంతోష్,నరేష్, శశిధర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

సికిల్ సెల్ స్క్రీనింగ్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సికిల్ సెల్ స్క్రీ నింగ్ పై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అంగన్వాడిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు సికిలి సెల్ ఎనీమియా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాయల్గొని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి రక్త నమూనా పరీక్షలు చేసేందుకు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రాథమిక వైద్య పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ జరిగినట్ల యితే వారి యొక్క రక్త సమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ పూర్తి స్థాయిలో జరుగుతుందని వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచి తంగా వైద్య చికిత్సలను అందజేస్తుందన్నారు. రోగుల వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపీఓ మమత, పిహెచ్ఎన్ శోభ, ఎల్‌టి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సతేంద్రం పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ ధర్మబిక్షం



నవతెలంగాణ-జనగామ

విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై తక్షణమే చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని శ్రీ అరబిందో సెయింట్ మేరీస్ ప్రైవేటు పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో పాఠశాలల సమీపంలో అమ్ముతున్న నోట్ పుస్తకాలు పాఠ్యపుస్తకాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పాఠశాల యాజమాన్యాలను ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. అనంతరం కలెక్టరేట్లోనే అదనపు కలెక్టర్ ప్రభుదేశాయని కలిసి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేస్తున్నారన్న అని వివరించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను తదితర సామాగ్రిని వ్యాపారంగా అమ్మడాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంకి జిల్లా అధ్యక్షుడు సందీప్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాజకీయ అహంకారంతోటి మీరేం చేసుకుంటారో చేసుకోండి? మేము నోటుబుక్కులు ఇలానే అమ్ముతామని ఖరాకండిగా చెప్పున్న ప్రైవేటు యాజమాన్యం పై జిల్లా విద్యాధికారులు నోరు మెదకపోవడంలో అంతటి ఏమిటి అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రవేట్ పాఠశాలలపై పట్టించుకునే నాధుడే కరువయ్యారు అని విమర్శించారు.విద్యా హక్కు చట్టం పకడ్బందీ అమలు పరచడం లేదన్నారు. జీవోనంబర్ 1 ప్రకారం అధిక ఫీజులు వసూలు చేయెద్దు, పాఠశాలలో ఎలాంటి పుస్తకాలు యూనిఫాం అమ్మకూడదన్నారు. జీవో నంబర్ 91 సెక్షన్ 8(1) ప్రకారం ఐఐటీ,ఒళంపాయడ్, టెక్నో అని పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో డిఎఫ్ సిఆర్ కమిటీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. డీఈవో, కలక్టర్ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్నారు. విద్యార్థులను మోసం చేస్తే, పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు, వాటి గుర్తింపు రద్దయ్యే దాక పోరాడుతాం అని హెచ్చరించారు. ప్రైవేటు యాజమాన్యాలు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన, మీ వెనుక ఎన్ని రాజకీయ అండదండలు ఉన్న మీ తాటాకు చప్పులకు భయపడేదిలేదన్నారు.ఒకవైపు విద్య హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు రావడానికి అరికట్టకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, వికాస్, విజయ్, మహేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను ఆపాలి

తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన ముత్తారం రైతులు

నవతెలంగాణ-పాలకుర్తి

సొంత పట్టా భూముల నుండి అక్రమంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు చేస్తున్న కుట్రలను ఆపాలని ముత్తారం గ్రామ రైతులు కోరారు. శనివారం తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్‌కు రోడ్డు నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రైతులు చిలువేరు రాజ్ కుమార్, చిలువేరు కొమురెల్లి, చిలువేరు రాజు, చిలువేరు లక్ష్మణ్ లు మాట్లాడుతూ కొంతమంది రైతుల వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం మా సొంత పట్టా భూముల నుండి రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు కాంట్రాక్టర్‌తో ముత్తారం గ్రామ ప్రజా ప్రతినిధులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. రోడ్డు లేని రైతుల వద్ద నుండి గ్రామానికి చెందిన కొంతమంది ముడుపులు తీసుకున్నారని ఆరోపించారు. ముత్తారం నుండి మంచుప్పులకు వేరే దారి ఉన్నప్పటికీ కావాలని కుట్రలు చేస్తూ పట్టా భూముల మధ్య నుండి రోడ్డు తీసేందుకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పోయనీయకుంటే మీ అంత చూస్తామని ప్రజా ప్రతినిధులు గ్రామానికి చెందిన నాయకులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ముత్తారం నుండి మంచుప్పుల గ్రామానికి వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్డు ఉన్నప్పటికీ ఫార్మేషన్ రోడ్డుకు మరమ్మత్తులు చేయకుండా నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు చేస్తున్న కుట్రలను ఆపాలని తహసిల్దార్‌ను కోరామని తెలిపారు. పట్టా భూముల నుండి రోడ్డు నిర్మాణ పనులు చేపడితే సుమారు పది ఎకరాల వరకు నష్టపోతామని తెలిపారు. కొంతమంది రైతుల వ్యక్తిగత అవసరాల కోసం రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు జరుగుచున్న దౌర్జన్యాలను కట్టడి చేసి న్యాయం చేయాలని రైతులు అధికారులను కోరారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కొడకండ్ల

తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రోజువారి వృత్తిలోని భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీసేందుకై వెళ్లిన సుధ గాని వెంకన్న గౌడ్ (42) కల్లు గీస్తున్న సమయంలో మోకు జారి తాటి చెట్టుపైనుండి కింద పడడంతో నడుముకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గీత కార్మికునికి ప్రభుత్వం వైద్యం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

కౌశిక్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి

పాలకుర్తిలో నల్ల బ్యాడ్జీలతో ముదిరాజుల నిరసన

నవతెలంగాణ-పాలకుర్తి

ముదిరాజులను అవమానపరిచిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (ముదిరాజ్ సంఘం భవనం) వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించడం, అవమాన పరచడం సరికాదని, పరస్పర గౌరవించుకోవడం అవసరమన్నారు. కులాల మధ్య అసమానతలు సృష్టించడం సరికాదని, ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలని, సామాజిక రాజకీయ రంగాల్లో తమ చైతన్యాన్ని చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దాసరి మధు, డైరెక్టర్లు మామిండ్ల రమేష్ రాజా, జీడి మనోహార్, దుంపల సంపత్, సొసైటీ సభ్యులు రేగుల కష్ణ, జీడి నిరంజన్, ఎలబోయిన సోమేష్, మామిండ్ల సంపత్, శెవ్వ నాగరాజు, జీడి బాలరాజు, శేరు అశోక్, మామిండ్ల భాస్కర్, సాగర్, అభిలాష్ పాల్గొన్నారు.

కించపరిచే వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని వదలం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ముదిరాజ్ కులాన్ని కించపరుస్తూ అసభ్యకరంగా చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని వదలబోమని తక్షణమే ఎమ్మెల్సీ పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో మత్స్య శాఖ అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు (లింగం) ఆధ్వర్యంలో ప్రధాన జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి, కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి తన అహంకార వైఖరితో దౌర్జన్యంగా ముదిరాజ్ జర్నలిస్ట్ అజయ్‌ను కిడ్నాప్‌చేసి, చిత్రహింసలకు గురి చేసి ముదిరాజుల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరించి, పరుష పదజాలంతో మాట్లాడిన పాడికి పాడె కట్టే రోజులు దగ్గరపడ్డాయని మండిపడ్డారు. ఇప్పటికైనా బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళనలు మరింతగా చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు (లింగం), గోనెల వెంకన్న, ఎంపిటిసి రాజు, మాజీ ఎంపిటిసి గోనెల ఉపేందర్, పెసరు సారయ్య, మునిగెల రాజు, చిక్కుడు రమేష్, రాములు, నీల సమ్మయ్య, రాజు, కుమ్మం ఉపేందర్, మునిగెల మహేష్ పాల్గొన్నారు.



రాష్ట్ర క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా యువజన క్రీడల అధికారి పివిఆర్ చారి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలో 4, 5 తరగతిలో ప్రవేశాల కోసం క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం హకింపేట, ఆదిలాబాద్ కరీంనగర్‌లో ప్రవేశాలకు మూడు విడుతలుగా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి పివిఆర్ చారి శనివారం తెలిపారు.మండల స్థాయిలో జరిగే బాలబాలికలకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పోటీలు జూలై 1 నుండి 5వ తేదీ లోపు అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎత్తు బరువు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాండ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు ద్వారా ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశం కోసం విద్యార్థులు 1 సెప్టెంబర్ 2013 నుండి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించిన వారిగా ఉండాలని పేర్కొన్నారు. 5వ తరగతిలో విద్యార్థులు 1 సెప్టెంబర్ 2012 నుండి 31 ఆగస్టు 2013 మధ్య జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జూలై 12న జడ్పిహెచ్ఎస్, జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ ములుగులో జిల్లా యువజన క్రీడల అధికారి ద్వారా నిర్వహించబడె పోటీలో పాల్గొనాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8919274960, 7330326241 సంప్రదించగలరని కోరారు.

కుటుంబాలను పరామర్శించిన గోవింద్ నాయక్



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన కొర్ర భీం సింగ్(పోలీస్ హెడ్ కానిస్టేబుల్) శుక్రవారం మతిచెందగా జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ స్థానిక సర్పంచ్ రామ్ కుమార్, ఎంపీటీసీ విజయ రామ్ నాయక్ తో కలిసి శుక్రవారం భీం సింగ్ భౌతికాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి భీం సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ అయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం ప్రకటించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన కొర్ర జై సింగ్ (పోలీస్ కానిస్టేబుల్) ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జై సింగ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటూ సానుభూతి తెలియజేసి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కునూర్ మహేష్ గౌడ్, బైకాని ఓదెలు,రాజు, బల్గురి నవీన్, గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించిన సిఎం కేసీఆర్ పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని సిఎం కేసీఆర్ గారిని కోరినట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన నడికుడ, దామెర పోలీస్ స్టేషన్లకు భవనాలు, పరకాల, నడికుడ ,ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాలకు, గ్రామాలకు అనుసంధానంగా ఉండే రహదారుల పునరుద్ధరణకు, కొత్త రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిఎం కేసీఆర్‌ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సిఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.




జీవో 60 ప్రకారం వేతనాలు...

పెండింగ్ జీతాలు చెల్లించాలని

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

అడిషనల్ కలెక్టర్‌కు, డిపిఓకు సమ్మె నోటీస్ అందజేత




నవతెలంగాణ-ములుగు

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పిఆర్సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19 వేల రూపాయలు చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీ వారిగా పంచాయతీ కార్మికులకు 15000, బిల్ కలెక్టర్, కారోబార్ లకు 19500 చెల్లించాలని, కారోబార్,బిల్ కలెక్టర్, అసిస్టెంట్ పంచాయత్ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని శనివారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి జాతీయ రహదారి పై ర్యాలీ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వైవి గణేష్, డిపిఓ వెంకయ్యకి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓ రఘు మాట్లాడుతూ రాష్ట్ర మేర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయినప్పటికీ, రాష్ట్రంలో ఉన్న ఇతర ఉద్యోగులు అందరికి వేతనాలు పెంచి పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచకపోవడం వలన కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని, 2014 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుని నియమించి పనులు చేయిస్తున్నారన్నారు.ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతున్నదని, గ్రామాల విస్తరణ పెరిగిందని,దీంతో ప్రతి గ్రామపంచాయతీలో ప్రజల అవసరాలు కనుగుణంగా కార్మికులను నియమించాలని, సిబ్బందిని అందరికి ఉద్యోగ భద్రత, కనీసవేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదం భీమా సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ మొదటి పిఆర్సీ ప్రకారం మినిమమ్ వెజ్ 19000 వేలు ఇవ్వాలని, ఈలోపు జీఓ 60 ప్రకారం వెంటనే వేతనాలు పెంచాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో 51 తీసుకువచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందని,గ్రామపంచాయతీలోని వివిధ రకాల కేటగిరీలను రద్దుచేసి కలం పట్టిన కరోబార్ బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని,మల్టీపర్పస్ వర్కర్ విధానం పేరుతో ఏ పనైనా చేయాలని బలవంతంగా బాండ్ పేపర్లపై సంతకాలు చేయించుకుని కార్మికులను వేధింపులకు గురి చేస్తూ పనిలో నుండి తొలగిస్తున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బందితో నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

ఈ కాలంలో గ్రామపంచాయతీలకు కొత్తగా ట్రాక్టర్లు కేటాయించిన తర్వాత ట్రాక్టర్ నడిపేందుకు డ్రైవర్లు లేకపోవడం పంచాయతీ కార్మికులతోనే డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యుల్లో కొరకు ఉద్యోగం, నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని, దీని ఫలితంగా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,ప్రతి ఉద్యోగ కార్మికులకు సంవత్సరానికి రూ. 399 కేంద్ర ప్రభుత్వ తపాల బీమా ప్రీమియంతో ప్రమాదంలో మరణించిన అంగవైకల్యం పాలైన గాయాల పాలైన సహజ మరణం పొందిన కార్మికులకు ప్రభుత్వమే డబ్బులు చెల్లించి పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వెంటనే సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతున్నామని,లేకుంటే జూలై 6 నుండి సమ్మె చేస్తామని,గ్రామాల్లో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బూడిమే సదయ్య, జితేందర్, కొమురల్లి, గుత్తికొండ రవి, నారాయణ, ప్రసాద్,సతీష్, సమ్మయ్య, రాజు, నర్సమ్మ, వజ్రం, ఆదినారాయణ, కొమురమ్మ, తిరుపతి,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పేదల భూములు బలవంతంగా తీసుకోవద్దు



బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్

నవతెలంగాణ-ములుగు

మేడారం ఆదివాసీ గిరిజన పేదల భూములు బలవంతం గా తీసుకోకూడదని బిఎస్పి జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ములుగు అసెంబ్లీ అధ్యక్షులు ఎంపెల్లి వీరస్వామి, తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులు నద్దునూరి రాజబాబు, గజ్జెల నవీన్‌ల ఆధ్వర్యంలో శనివారం మేడారం గ్రామ భూనిర్వాసితులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ గద్దెలకు అతి సమీపంలో ఉన్న పేద ఆదివాసీల భూములను, ప్రభుత్వం జాతర అభివృద్ధి పేరుతో బలవంతంగా తీసుకో జూస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. పేసా గ్రామ సభ తీర్మానం ప్రకారము ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనకకి తీసుకోవాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తాన్నన్న కేసీఆర్ ఎందుకు ఆదివాసి ప్రజల భూములను అభివృద్ధి పేరుతో, పల్లె ప్రకృతివనాలు, క్రీడా మైదానాల, పేరుతో బలవంతంగా లాక్కుంటుందని ప్రశ్నించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మల ఆచార సాంప్రదాయాలను కొనసాగించే, ఆదివాసీలను గద్దెల సమీపంలో అమ్మవార్లకు అనేక రూపాలలో పూజలు నిర్వహిస్తూ, సాంప్రదాయాన్ని కాపాడుతున్న గిరిజనులను ఆ ప్రాంతం నుండి తరలించే కుట్రలో భాగంగానే మేడారం రైతుల నుండి గతంలో 28 ఎకరాలు ప్రస్తుతం 19.20 ఎకరాలను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందన్నారు. ప్రజలు ఈ అన్యాయాన్ని గుర్తి ఎరిగి, భూములను కాపాడుకోవడానికి పోరాటాలు చేయాలని అందుకు బీఎస్పీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పిసా తీర్మానం ప్రకారము అట్టి భూములను గిరిజనులకే చెందే విధంగా, సర్వేను రద్దు చేస్తాం అని స్థానిక కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కోరారు.గతంలో ప్రజల నుండి సేకరించిన భూమికి తగిన నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదని, వెంటనే వారికి ఆ నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు చాగంటి రమేష్, సాయికిరణ్, లక్ష్మణ్, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.